




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 3 సంచిక: 274, పేజీలు - 09

శనివారం, జనవరి 13, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### రాముడి ప్రాణప్రతిష్ఠ చేసేందుకే

## నన్ను పుట్టించాడేమో

**- ప్రధాని మోదీ భావోద్వేగం**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఈ నెల 22వ తేదీన అయోధ్య ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ వేడుకకు ముందుగా దాదాపు 11 రోజుల పాటు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ క్రమంలోనే "అనుష్ఠానం" కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ మేరకు స్వయంగా మోదీ సోషల్ మీడియాలో ఓ

6లో

### బీఆర్ఎస్ చేజారిపోతున్న

## ద్వితీయ శ్రేణి క్యాడర్

**ముస్సిపాలిటీల్లో కాంగ్రెస్ చేతికి అధికారం**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది. అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది.

**40కిపైగా మున్సిపాలిటీల్లో అవిశ్వాసం**

రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగామున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా అవిశ్వాసాలకు మద్దతునిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తూండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు.

**పెద్ద మున్సిపాల్టీల్లోనూ అధికారం మార్పు**

హెచ్ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు

6లో

### ధరణిపై

## సీఎం రేవంత్ ఫోకస్

- భూ సమస్యలపై చర్చించిన ధరణి కమిటీ
- పెండింగ్లో రెండున్నర లక్షలకు పైగా అప్లికేషన్లు
- వాటికి పరిష్కారం చూపనున్న ప్రభుత్వం



6లో

## భూగోళానికి పొంచివున్న విపత్తు

**- అత్యంత వేడి సంవత్సరంగా 2023**

- 2016 రికార్డులు బద్దలుగొట్టిన 2023 క్యాలెండర్ ఇయర్
- ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 14.98 డిగ్రీలుగా నమోదు
- 2016 నాటి కంటే 0.17 డిగ్రీలు అధికం
- వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ 421 పీపీఎంకు చేరిక



6లో

## బలమైన నేతలకు నిరాదరణ

**- జంబ్లింగ్‌తో సీనియర్లకు టెన్షన్ - జగన్ పార్టీ నేతలను ఇబ్బంది పెడుతున్నారా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీలో మూడు జాబితాలు రిలీజయ్యాయి. అసెంబ్లీ, పార్లమెంట్ కు కలిపి59 సీట్లలో ఇంచార్జుల్ని మార్చారు కానీ.. ఇంకా చాలా వాటిపై స్పష్టత రావాల్సి ఉంది. ముఖ్యంగా ప్రకాశం జిల్లా పరిస్థితి తేలడం లేదు. ప్రకాశం జిల్లాలో సీట్ల ఖరారుపై చర్చల బాధ్యత పార్టీ సమన్వయకర్త సాయిరెడ్డికి అప్పగించారు. ఎంపీ మాగుంటకు సీటు లేదనే సంకేతాలు పార్టీ నుంచి కనిపిస్తున్నాయి. మాజీ మంత్రి బాలినేని సీట్ల మార్పు పైన ఆగ్రహంగా

6లో

### దారులన్నీ

## సొంతూరి వైపే

**- హైదరాబాద్ - విజయవాడ హైవేపై వాహనాల రద్దీ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సంక్రాంతి పండుగకు పల్లెలు సిద్ధమవుతున్నాయి. ఉపాధి నిమిత్తం పట్టణాలకు వచ్చిన వారు తమ సొంతూరికి

6లో

## రేవంత్ మంత్రివర్గంలోకి కోదండరాం.?

**- విస్తరణ ముహూర్తం ఫిక్స్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**
ముఖ్యమంత్రి రేవంత్ పార్టీలో పదవుల పంపకం పైన కసరత్తు చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని భావిస్తున్నారు. తెలంగాణలో మెజార్టీ లోక్ సభ సీట్లు గెలవటం ఇప్పుడు రేవంత్ కు సవాల్ గా మారుతోంది. దీంతో, మంత్రివర్గ విస్తరణకు హైకమాండ్ అనుమతి కోరారు. తన కేబినెట్ లోకి ప్రొఫెసర్ కోదండరామ్ ను తీసుకోవాలని రేవంత్ ఆలోచనగా తెలుస్తోంది. దీని పైన హైకమాండ్ తుది ఆమోదం రావాల్సి ఉంది.

**రేవంత్ కసరత్తు**

రేవంత్ రెడ్డి పాలనలో పార్టీలో కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీలో ముఖ్య నిర్ణయాలకు హైకమాండ్ అనుమతితోనే అమలు చేయనున్నారు. ఈ క్రమంలో భాగంగా మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గంలో మరో ఆరుగురికి అవకాశం ఉంది. వారి కోసమే కొన్ని ప్రధాన శాఖలను పెండింగ్ పెట్టారు. అందులో

6లో





# విజయవాడలో కోరలు చాస్తున్న కాల్ మనీ

## - దందా చేస్తున్న బ్యాంక్ మేనేజర్ దంపతులు..?



విజయవాడ (ప్రశ్న న్యూస్) బెజవాడలో కాల్ మనీ దందా కొత్త పుంతలు తొక్కుతోంది. ఏకంగా ప్రైవేట్‌బ్యాంక్ మేనేజర్లే కాల్ మనీ నిర్వాహకుల అవతారం ఎత్తి అమాయక ప్రజలను ట్రాప్ చేస్తున్నారు గుంటూరు, విజయవాడ పడమటలో ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్‌లు కాల్ మనీ దందా చేస్తున్నారు గుంటూరు విజయవాడలకు చెందిన యువకులను ట్రాప్ చేయడం వారి వద్ద నుంచి చెక్‌లు, పాన్ కార్డులు తీసుకుని వారికి డబ్బు ఇవ్వడం వీరి పని..ఇందుకోసం ప్రత్యేకంగా ఒక టీంను ఏర్పాటు చేసుకుని మూడో వ్యక్తికి అనుమానం రాకుండా కాల్ మనీ దందా చేస్తున్నారు. మరోసారి బెడవాడ కేంద్రంగా కాల్ మనీ దందా చాపకింద నీరుల వ్యాపిస్తోంది గన్నవరం కేంద్రంగా మూడు నెలల క్రితం జరిగిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.గన్నవరానికి చెందిన ఒక యువకుడిని గుంటూరు ,విజయవాడ పడమటలో ఓ ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్లుగా పని చేస్తున్న భార్యభర్తలు ట్రాప్ చేశారు..యువకుడి డబ్బులు ఇస్తామని అతని దగ్గర నుంచి చెక్‌లు, పాన్ కార్డులు తీసుకున్నారు. ఆ తర్వాత యువకుడు డబ్బు కట్టినా బ్యాంక్ మేనేజర్లు అధిక వడ్డీల పేరుతో ఇంకా కట్టాలని యువకుడిపై వేధింపులకు దిగారు వారు ఇచ్చిన మొత్తానికి రెండు రెట్లు అధికంగా కట్టించుకున్నారు. ఆ పై కూడా వేధింపులు ఆగలేదు ఇంకా కట్టాలంటూ ఫోన్లు,మెసేజ్ లతో మానసికంగా వేధించారు. ఆ యువకుడు ఆత్మహత్య చేసుకునేలా పురిగొల్పారు.ఆ తర్వాత కుడా యువకుడిని ట్రాప్ చేసిన బ్యాంక్ మేనేజర్ల వేధింపులు పెచ్చుమీరిపోయాయి ఏకంగా ఇంటికి వచ్చి వేధించారు.ఇంట్లో ఉన్న యువకుడి తాతను కూడా కాల్ మనీ నిర్వహకులు వేధించడం మొదలుపెట్టారు మనవడు అప్పు చేశారని ఆ అప్పు తీర్చాలని వృద్ధుడిపై ఒత్తిడి తీసుకువచ్చారు..'మీ మనువడు అప్పు తీసుకున్నాడు అప్పు కడుతావా చస్తావా అని వృద్ధుడిపై వేధింపులకు దిగారు'. అప్పు పేరుతో ఏకంగా వృద్ధుడి భూమిపై కన్నేసిన బ్యాంక్ మేనేజర్‌లు యువకుడి తాత పేరుమీద ఉన్న భూమిని బ్యాంక్ మేనేజర్ తన భార్య పేరు మీదకు రాయించుకున్నారు.మార్చుకున్న భూమి కొన్నట్లు చిత్రీకరించేందుకు బ్యాంక్ మేనేజర్ తన బ్రాంచ్‌లోనే యువకుడి తాత పేరు మీద పాన్ కార్డ్ లేకుండా అకౌంట్ ఓపెన్ చేశారుపెద్దగా చదువుకోని ఆ పెద్దాయన పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా మేనేజర్ చెక్ బుక్ కూడా జారీ చేశారు. యువకుడికి, అతని తాతకు తెలియకుండా బ్యాంక్ మేనేజర్లు తాత అకౌంట్లో డబ్బులు వేస్తూ అతని సంతకం లేకుండానే పాన్ కార్డ్ ,ఆధార్ కార్డులేవి లేకుండానే రూ. 5 లక్షలు బ్యాంక్ మేనేజర్లు విత్ డ్రా చేశారు ఇలా కాల్ మనీ బ్యాంక్ మేనేజర్లు పథకం ప్రకారం యువకుడిని అతని తాతను వేధించి బ్యాంక్‌మేనేజర్ బాధితుల భూమిని తన భార్య పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. మరోవైపు తనను మోసం చేసి, బ్యాంక్ మేనేజర్లు తమ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని యువకుడి తాత ఆందోళన చెందుతున్నారు.తనకు తెలియకుండానే తన పేరుతో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి చదువు రాని తన పేరుతో చెక్ బుక్ ఇచ్చారని వాపోయారు అంతేకాదు తనకు తెలియకుండానే తన సంతకం లేకుండానే తన అకౌంట్ నుంచి కాల్ మనీ నిర్వహకులు డబ్బులు విత్ డ్రా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..అంతేకాదు బాధిత యువకుడు, అతని తాతకు జరిగిన అన్యాయంపై పోలీసులకు కంప్లైట్ చేస్తే కాల్ మనీ నిర్వహకులు, బ్యాంక్ మేనేజర్లు తిరిగి బాధితులపై బెదిరింపులకు దిగుతున్నారు..తిరిగి కేసులు పెడుతామంటూ వార్నింగ్ ఇస్తున్నారు. మూడు నెలల క్రితం జరిగిన ఈ సంఘటన ఇప్పుడు వెలుగులోకి రావడంతో బెజవాడ ఉలిక్కిపడింది. ఇంకా వెలుగులోకి రాని ఇలాంటి ఘటనలు ఎన్ని ఉన్నాయో అని పోలీసులు ఆరా తీస్తున్నారు.రాష్ట్రంలో కాల్ మనీ దందా పోయింది అనుకుంటున్న సమయంలో మళ్లీ గన్నవరం ఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# పలువురు సర్కిల్ ఇన్స్పెక్టర్‌ల బదిలీలు



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న పలువురు సిఐలను బదిలీ చేస్తూ శుక్రవారం మల్టీ జోన్ -1 పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ బోర్డు ఐ జి, పోలీస్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.వారంతా వెంటనే సంబంధిత ఆఫీసర్లకు రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కగజ్ నగర్ లో పని చేస్తున్న సి ఐ బుద్ధ స్వామిని జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ బదిలీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న నటేష్ ను ఐజిపి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. జగిత్యాల డి ఎస్ బి లో పని చేస్తున్న నాగేశ్వరరావు ను మల్యాల సర్కిల్ కు బదిలీ చేశారు. మల్యాల పని చేస్తున్న కోటేశ్వర్ ను కరీంనగర్ కు సి ఎస్ బి కి బదిలీ చేశారు. సి ఎస్ బి లో పని చేస్తున్న సృజన్ రెడ్డి ని సి ఎస్ బి -1 లో వేకెన్సీ ఉంచారు. జగిత్యాల సిసిఎస్ ఉన్న వెంకటేశ్వర్లను జగిత్యాల డి ఎస్ బి లో వేకెన్సీ లో ఉంచారు. రామగుండం కమిషనరేట్ మంథని సర్కిల్ లో పని చేస్తున్న సతీష్ ను ధర్మపురి సర్కిల్ కు బదిలీ చేశారు. అక్కడ ప్రస్తుతం పని చేస్తున్న రమణమూర్తి ని ఐ జి పి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల డి సి ఆర్ బి లో పని చేస్తున్న రఘుపతిని సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ప్రస్తుతం అక్కడ పని చేస్తున్న ఉపేందర్ ను ఐజి కి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. కామారెడ్డి డి ఎస్ బి 2 లో ఉన్న చంద్రశేఖర్ రెడ్డిని కామారెడ్డి టౌన్ పి ఎస్ కు బదిలీ చేశారు. జగిత్యాల డి సి ఆర్ బి లో ఉన్న రాజారెడ్డిని భైంస టౌన్ పోలీస్ స్టేషన్ కు, అక్కడ పని చేస్తున్న ఎల్ శ్రీను ను ఐజి కి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.

# యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద

## - కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద అని భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని శు క్రవారం భౌరంపేట్‌లోని వివేకానందుడి విగ్రహానికి కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రధాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని, మహోన్నత బావాలతో ఆధ్యాత్మిక ఆదర్శాలతో మాతృదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ కౌన్సిలర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు మురళీ యాదవ్, సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాజిరెడ్డి, కొమ్ము జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు అంశాలపై హీటెక్కిన బోర్డు సమావేశం



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సమావేశం నిన్న డిఫెన్స్ ఎస్టేట్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశానికి హాజరైన బోర్డు అధ్యక్షుడు కె.సోమశేఖర్.ఉదయం 11:30 గంటలకు మొదలైన మీటింగ్ పలు అంశాలపై సివిల్ మెంబర్ రామకృష్ణ ప్రస్తావించారు. కంటోన్మెంట్ సిఇఓ మధుకర్ నాయక్ సమాధానం చెబుతున్న సంతృప్తి చెందక,

పలు మార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పలు అభివృద్ధి పనులకు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అంతరాయం ఏర్పడింది.అదిగాక గడిచిన నాలుగు నెలలుగా బోర్డు సమావేశం ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.ప్రస్తుతం బోర్డుకు కావాల్సిన నిధులు,అవి ఎలా సమకూర్చుకోవాలో ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు బోర్డు సివిల్ మెంబర్ రామకృష్ణ.తెలంగాణ సర్కారు నుంచి రావాల్సిన బకాయిలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి మొండి వసూళ్లు వసూలు చేసిన విషయం గుర్తు చేశారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పలు వ్యాపార సముదాయాల భవనాలు, రెసిడెన్షియల్ హౌసెస్లు గతంలో బోర్డు అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. జిహెచ్ఎంసిలో గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉన్నత న్యాయస్థానం ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఅక్రమానిర్మాణాలను, సక్రమం చేయడానికి బిల్డింగ్ రెగ్యులైజేషన్ స్కీం, బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం ని తెర మీదకు తెచ్చిన ప్రభుత్వం, తద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయలు జమా అయిన విషయం అందరికి తెలిసిందే.అలాగే కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలను బిఆరెఎస్,బిపీఎస్ ద్వారా వెసులుబాటు కల్పిస్తే సుమారు ఐదు వందల కోట్ల రూపాయలు బోర్డు ఖజానాకు చేరుతాయి అని నిన్న సమావేశంలో సివిల్ మెంబర్ రామకృష్ణ వ్యక్తం చేశారు.దానికి బదులుగా సిఇఓ మధుకర్ నాయక్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు "2006" చట్టం ప్రకారం "ఎఫ్ ఎస్ ఐ" నిర్మాణాల భవనాల ఎత్తు, ఆర్మీ స్థావరాలు పలు రకాల అంశాలు ఉండడం వల్ల బోర్డు పరిధిలో "బిఆరెఎస్, బిపీఎస్"వంటి పథకాలు వర్తించవు అని తేల్చేశారు మధుకర్ నాయక్.

### ఇరవై ఏళ్ల కలని నెరవేర్చండి

1908 సంవత్సరంలో నిజాం ప్రభుత్వం నుంచి హస్మత్ పేట పరిధిలో "32:29 గుంటల స్థలాన్ని కొనుగోలు చేసింది కంటోన్మెంట్.స్థానిక ప్రజల నుంచి సేకరించిన మలవిసర్జనను ఆ ఖాళీ స్థలంలో ఆరు అడుగులు తవ్వి మలవిసర్జనను వేసి మూడు అడుగుల వరకు మట్టితో కప్పి పక్షం రోజుల తర్వాత ఎరువును తయారుచేసి రైతులకు విక్రయించే వారు.దానిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో రాయి రావడంతో తిరిగి నిజాం ప్రభుత్వానికి అప్పగించారు.కాలక్రమేనా ఆ భూమి నిరుపయోగంగా ఉండడం, దాన్ని ఇతరులు భూకబ్జాకు పాల్పడుతున్న విషయం తెలుసుకున్న బోర్డు అధికారులు కంటోన్మెంట్ బోర్డు లో విధులు నిర్వహించే గ్రూప్ "డి" జూనియర్ అసిస్టెంట్లు,ఇతర విభాగాల అధికారులు అందరూ కలిసి "రక్షణ శాఖ కు కంటోన్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా ఉద్యోగాలకు హౌసింగ్ స్కీం కింద ట్రేచింగ్ పాయింట్ స్థలాన్ని కేటాయించాలని 2019 లో కోరడంతో, సానుకూలంగా స్పందించిన రక్షణ శాఖ బోర్డు అభిప్రాయం కోసం సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు కి పంపించారు.ఈ అంశం నిన్న బోర్డు సమావేశంలో చర్చించారు అధ్యక్షుడు కె.సోమశేఖర్, సిఇఓ మధుకర్ నాయక్, సివిల్ మెంబర్ రామకృష్ణ.ప్రస్తుతం మిగిలినది "28:29 గుంటల భూమి.కొంత మేర స్థలంలో 536 ప్లాట్లు నిర్మించాలని ప్రతిపాదించారు. ఆ భూమిలో నిర్మాణం చేపడితే స్థానిక బోర్డు ఉద్యోగుల్లో ఆనందం వెల కట్టలేని ది. గతంలో రాష్ట్ర సర్కారు నుంచి పలు అభివృద్ధి పనులకు నిధులు తీసుకు వచ్చిన దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న ని గుర్తు చేశారు బోర్డు అధ్యక్షుడు కె.సోమశేఖర్. తండ్రి తరహాలో ఎమ్మెల్యే లాస్యనందిత కూడా కంటోన్మెంట్ అభివృద్ధి కి సహకరించాలని కోరారు.

### ప్రధాన మంత్రి సిఫార్సు

బోర్డు పరిధిలో ఉన్న ఏడో వార్డులో ఆషా ఆఫీసర్స్ కాలనీ నుంచి అమ్ముగూడ వరకు రోడ్డు పనులు చేపట్టాలని ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి లేఖ రావడంతో వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధ్యక్షుడు సోమశేఖర్ కోరారు.నిధుల విషయంలో అవసరమైతే ఎంపీ, ఎమ్మెల్యే నిధులు, లేకపోతే జిహెచ్ఎంసి అధికారులుతో సమన్వయం చేసుకుంటూ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నివసించే ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బోర్డు అధ్యక్షుడు కె.సోమశేఖర్.

# శిల్పారామంలో గాంధీ శిల్పబజార్‌కు అనూహ్య స్పందన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** మాదాపూర్ లోనీ శిల్పారామం లో నిర్వహిస్తున్న గాంధీ శిల్ప బజార్ కి సందర్శకులనుండి అనూహ్య స్పందన వస్తుంది.హస్తకళా ఉత్పత్తులు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గాయత్రీ నృత్య కళాక్షేత్ర గురు వైష్ణవి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌత్వం,పలుకే బంగారమాయెనా,అమ్మ నీరాజనం, కృష్ణ కలయసఖి, మహా గణపతిమ్, జతిస్వరం, ముద్దుగారే యశోద మొదలైన అంశాలను హరిచందన, ఆద్విక, విహారిణి, భార్గవి,తపస్య, ఆరాధ్య ,కీతిమొదలైన వారు ప్రదర్శించి సందర్శకులను ఎంతగానో మెప్పించారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

## - నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన మహోన్నత మూర్తి,యువతకు ఆదర్శనీయులు స్వామి వివేకానంద గారి 161 వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి కార్పొరేటర్లు, రోజా దేవి రంగరావు ,నార్నె శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు తో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఆద్యాత్మిక ఆదర్శాలతో మాతృదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వివేకానందుడి స్ఫూర్తి తో నేటి యువత నడయాడలని ఆకాంక్ష లతో భారతీయులందరికి ప్రపంచ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు లేవండి మేల్కోండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి అంటూ ఇలా ఒకటేంటి ఎన్నో ప్రసంగాలతో మరెన్నో సందేశాలతో యువతను ఆకట్టుకున్న యోగి వివేకానంద అని భారతదేశ ఖ్యాతిని, మన దేశ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ఏకైక వ్యక్తి స్వామి వివేకానంద అని భారతదేశంలోనూ,పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హిమగిరి రావు,భద్రయ్య,కార్తీక్ రావు,రామచంద్ర రావు,శ్రీనివాస్ రెడ్డి, మోజస్, లింగయ్య,అనిల్,యాదయ్య, ఆంజనేయులు రమణారెడ్డి,శేఖర్ ,మోహన్ రావు ,బాబు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ హెూలీస్టిక్ హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం

## - మెడికల్ క్యాంపు ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

## - సద్వినియోగం చేసుకున్న స్థానిక ప్రజలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్స్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వైద్యం సేవలు ఉచితంగా అందించడం గొప్ప విషయం అని అన్నారు.

స్థానిక ప్రజలు ఏర్పాటుచేసిన వైద్య శిబిరం ను బీ.పి, షుగర్, ఈసిజీ వంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఆరోగ్య తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాజియా, పబ్లిక్ రిలేషన్ కోఆర్డినేటర్ శివ, సందయ నగర్ కాలనీ ప్రెసిడెంట్ బసవరాజ్, వార్డు మెంబర్ శ్రీకళ, పురం విష్ణువర్ధన్ రెడ్డి, కళ్యాణి, ఉమారాణి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల దేవుడు పీజేఆర్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** పేదల గుండెల్లో దేవుడు గా నిలిచిన వ్యక్తి స్వర్గీయ కార్మిక నేత పి. జనార్ధన్ రెడ్డి అని మాదాపూర్ కు చెందిన నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ అన్నారు. పి జే ఆర్ జయంతి సందర్భంగా శుక్రవారం నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మాదాపూర్ లో అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద పీ జే ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పి జే ఆర్ మనమధ్య లేకపోయినప్పటికి అయన చేసిన సేవలు మర్చిపోలేనివి అన్నారు. పేదల గుండెల్లో చిరస్తాయిగా నిలిచే వ్యక్తి పి జే ఆర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కి చెందిన కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన
# తెలంగాణ ఫార్మా సొసైటీ

**- ఫార్మసీ కౌన్సిల్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోండి**
**- అవినీతి అక్రమాలకు మారుపేరుగా మారిన ఫార్మసీ కౌన్సిల్ అధికారులు సిబ్బంది**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఫార్మా సొసైటీ ఆధ్వర్యంలో 12న జనవరి, జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, డా. సి. దామోదర్ రాజనర్సింహా ని కలవడం జరిగింది. ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర, సేవలు చాలా ప్రధానమైనదని మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా ఈ మధ్య ప్రతి రోజూ పలు దినపత్రిక లో ప్రచురితం అవుతున్న, తెలంగాన ఫార్మసీ కౌన్సిల్ లో జరుగుతున్న అవకతవకల గురించి, కరప్షన్ ప్రాక్టీసెస్ గురించి, ఫేక్ ఫార్మసీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ గురించి, తెలంగాన ఫార్మసీ కౌన్సిల్ ఎలక్షన్స్ అవకతవకల గురించి ఫార్మసిస్టుల సమస్యల గురించి మంత్రి కి విన్నవించడం జరిగింది. అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగింది, మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫార్మా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సంజయ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ ఆనంద్, యూత్ వింగ్ ప్రెసిడెంట్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి రవాణా శాఖ అధికారి సురేందర్ రెడ్డి ఏసీబీ ట్రాప్..




**యాదగిరిగుట్ట( ప్రశ్న న్యూస్)** పోచపల్లి మండలం కాపర్యపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి నుండి పర్మిట్ క్యాన్సల్ కు 5000 రూపాయలు డిటిఓ సురేందర్ రెడ్డి, డ్రైవర్ మల్లికార్జున్ ద్వారా లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఎసిబి అధికారులు రూ.29000 నగదు రికవరీ తోపాటు, డిటిఓ సురేందర్ రెడ్డి, ఏజెంట్ అనిల్, సురేష్ లను అదుపులోకి తీసుకున్నారు. డిటిఓ డ్రైవర్ మల్లికార్జున్ పరారీలో ఉన్నట్టు ఏసిపి డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు.

## స్వామి వివేకానంద తత్వ భోధనలు ముందుతరాలకు గొప్ప సంస్కృతిక సంపద



**కోయిలకొండ (ప్రశ్న న్యూస్)** ప్రతి విధ్యార్థి స్వామి వివేకానంద ఆలోచనలు, తత్వభోదలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోయిలకొండ మండల పరిధిలోని సూరారం గ్రామ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బి.రాంమోహన్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు స్వామి వివేకానంద ఆలోచనల వైపు యువతను నడిపించడమే లక్ష్యంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 1863లో జనవరి 12వ తేదీన కలకత్తాలో జన్మించారని, ఆయన ఉపన్యాసాలు, రచనలు, లేఖలు, కవితలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచమంతా యువతను ప్రేరేపించాయని తెలిపారు. స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు, ఆలోచనలు భారతదేశానికి ఆయన ఇచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అన్నారు. అందుకే ఆయన జయంతి రోజును జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, సత్యనారాయణ, వెంకట్రాముడు, జగదీష్ రెడ్డి, నాగరాజు, మల్లీకార్జున్, చంద్రప్రకాష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మంగమ్మ, శర్మాజీ తదితరులు పాల్గోన్నారు.



# నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



హిమాయత్ నగర్ ( ప్రశ్న న్యూస్) హిమాయత్ నగర్ లోని కామ్రేడ్. సత్యనారాయణరెడ్డి భవన్ లోని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్-1725) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వేణు కుమార్, ప్రధాన కార్యదర్శి ఇందిరా శ్రీలక్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వీరేష్ బాబు, కార్యదర్శి జగన్ మోహన్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు అభిమన్యు, పుల్లయ్య, యాధయ్య, ఆరోగ్యమ్మ, భూమయ్య, అరుణ్, మునికుమార్, సరోజ, రేఖారాణి, సుజాత, నిర్మల, ఆజీజ్ తదితరులు పాల్గోన్నారు.

## ఓక్ వ్యాలి స్కూల్‌లో ఘనంగా
# సంక్రాంతి సంబరాలు







**జవహర్ నగర్(ప్రశ్న న్యూస్)** సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా తెలుగువారి అభిరుచుటకు అనుగుణంగా కాప్రా ఓక్ వ్యాలీ స్కూల్లో సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కాప్రా ఓక్ వ్యాలీ స్కూల్లో శుక్రవారం విద్యార్థులకు ఏర్పాటు చేసిన గాలిపటాలు రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు అందమైన పలు రంగురంగులతో వేసిన ముగ్గులు పలువురిని ఆకట్టుకున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన గాలిపటాలు ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఎంతగానో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ చిన్నారెడ్డి, డైరెక్టర్ ఆంతోని మేరీ బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సాంప్రదాయ కళలను మర్చిపోవద్దని ముగ్గుల పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలుపై దృష్టి

**హైదరాబాద్ :** తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ అభయహస్తం ఆరు గ్యారెంటీల అమలుకు దృష్టిసారించింది. ఈ మేరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి.. దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగానే దరఖాస్తులొచ్చాయి. జనవరి ఆరున ఈ కార్యక్రమం ముగిసిన నాటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రజాపాలనలో స్వీకరించిన దరఖాస్తుల్లో తప్పులుంటే సరిచేసిన తరువాతే వాటిని ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. దరఖాస్తుల్లో తప్పులు ఉన్నంత మాత్రన పక్కన పెట్టొద్దని.. తప్పులుంటే దరఖాస్తుదారులకు ఫోన్ చేసి వివరాలను సేకరించాలని సూచించారు. అన్ని డీటేల్స్ తీసుకోన్న తర్వాతే ఆన్లైన్ లో డేటా ఎంట్రీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు కాంగ్రెస్ నేత కస్తూరి నరేందర్ తెలిపారు.ధరణి కారణంగా ఏర్పడిన సమస్యలు పరిష్కరించేందుకు కసరత్తు మొదలైంది. భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రజలు, రైతాంగం ధరణి పోర్టల్ ద్వారా చాలా ఇబ్బంది పడ్డారని కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నేత కోదండరెడ్డి అన్నారు. ఆన్‌లైన్‌లో చాలా భూములు ఎంటర్ కాలేదని.. ఈ కారణంగా పలువురికి ప్రభుత్వ పథకాలు అందలేదని అన్నారు. సన్నకారు చిన్నకారు రైతులు భూమి అమ్ముకోవడానికి ఇబ్బందిపడ్డారని తెలిపారు.ధరణిలో మార్పులు చేర్పులు చేస్తామని గతంలోనే సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని కోదండరెడ్డి తెలిపారు. వేగంగా సమస్య పరిష్కారం కోసం కమిటీ వేశారని.. గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా అడుగులు వేస్తామని అన్నారు. ఇప్పటికే డేటాను సేకరించామని.. త్వరలోనే దీనిపై ప్రభుత్వానికి సూచనలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

**రుణ మాఫీ కోసం లోన్లు...** మనం అవసరం కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుంటాం. ఈ మెత్తాన్ని ఈఎంఐ రూపంలో బ్యాంకులకు చెల్లించే పద్ధతి ప్రస్తుతం అమలులోకి వచ్చింది. ఇక వస్తువులు కొనుగోలు చేసినప్పుడు సున్నా వడ్డీతో ఈఎంఐ చెల్లించే అవకాశాలు ఉన్నాయి? తెలంగాణ ప్రభుత్వం కూడా రైతు రుణమాఫీ విషయంలో ఇదే విధానం అవలంభించాలని భావిస్తోంది. తాము అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల ముందు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈమేరకు మేనిఫెస్టోలో కూడా పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. దీంతో ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాల మాఫీకి ప్రభుత్వం కొత్త ప్లాన్ వేస్తోంది.ప్రస్తుతం రాష్ట్రం రూ.6 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. ఇలాంటి పరిస్థితిలో రుణమాఫీ, అదీ ఏకకాలంలో చేయడం కత్తిమీద సామే. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కావడంతో దానిని నెరవేర్చాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో నిధుల సమీకరణ కష్టతరంగా మారింది. ఈ పరిస్థితిలో రేవంత్ సర్కార్ పంట రుణ మాఫీకి కొత్త ఆలోచనను తెరపైకి తెచ్చింది. ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేసి.. ఆ మొత్తాన్ని వాయిదా పద్ధతిలో బ్యాంకులకు చెల్లించాలని భావిస్తోంది. ఈమేరకు ప్రణాళిక రూపొందిస్తోంది. ఈ విషయమై ఇప్పటికే బ్యాంకర్లతో చర్చలు కూడా జరిపింది.పంట రుణాల మాఫీ కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాట చేయాలన్న ఆలోచనలో ఉంది. ఈ విషయాన్ని ట్విట్టర్‌లో ప్రకటించింది. ఈ కార్పొరేషన్‌కు స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, వాణిజ్య పన్నుల శాఖల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని మళ్లించాలని నిర్ణయించింది. రైతులకు ఒకేసారి రుణాలు మాఫీ చేయాలని బ్యాంకులను ప్రభుత్వం కోరింది. ఈమేరకు మాఫీ అయిన మొత్తాన్ని ఈఎంఐ పద్ధతిలో నెలనెలా బ్యాంకులకు చెల్లించే ప్రతిపాదనను సిద్ధం చేసింది.తెలంగాణలో 30 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. రూ.2 లక్షల చొప్పన మాఫీ చేస్తే.. ప్రస్తుతం రూ.32 వేల కోట్లు అవసరం. 2014, 2018 ఎన్నికల్లో పంట రుణాల మాఫీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. 2014లో విజయవంతంగా రుణాలు మాఫీ చేసింది. 2018లో మాత్రం ఇబ్బంది పడింది. పూర్తిస్థాయిలో రుణాలు మాఫీ చేయలేకపోయింది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో ప్రక్రియ నిలిచిపోయింది. ఇది కూడా ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమికి ఓ కారణం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది.

# శ్రీశైల దేవస్థానంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని పంచాహ్నిక దీక్షతో నిర్వహించపబడే సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఏడు రోజులపాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 18వ తేదీతో ముగియనున్నాయి.**



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్) లోక కల్యాణం కోసం నిర్వహించబడుతున్న ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ జ్యోతిర్లింగస్వరూపుడైన శ్రీమల్లికార్జునస్వామివారికి విశేషార్చనలు, మహాశక్తిస్వరూపిణి అయిన శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు,,నవగ్రహ మండపారాధనలు, కలశార్చనలు, జపాలు, పారాయణలు నిర్వహించబడుతున్నాయి.



ఉదయం 8.30 గంటల నుంచి ఆలయప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం జరిపించబడ్డాయి. బ్రహ్మోత్సవ ప్రారంభసూచకంగా అధికారులు ఆలయ అర్చకులు మరియు వేదపండితులు సంప్రదాయబద్ధంగా యాగశాల ప్రవేశం చేశారు.

### శివసంకల్పం:

వేదస్వస్తి తరువాత దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురువాలని, దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికి ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు జరగకుండా ఉండాలనీ, దేశంలో అగ్ని ప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరు సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు, వేదపండితులు లోక కల్యాణ సంకల్పాన్ని చెప్పారు.

### గణపతిపూజ :

సంకల్పపఠనం తరువాత ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజను చేయడం జరిగింది.

### చండీశ్వరపూజ :

గణపతిపూజ తరువాత శివ సంచార దేవతలలో ఒకరైన చండీశ్వరునికి విశేషపూజ జరిపించ బడింది. ఈ చండీశ్వరుడు స్వామివారి బ్రహ్మోత్సవ ఏర్పాటు చేస్తూ ఉత్సవాలను నిర్వహిస్తాడని చెప్పబడుతోంది.

### కంకణపూజ - కంకణ ధారణ :

చండీశ్వర అర్చన తరువాత కంకణాలకు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించబడ్డాయి. అనంతరం అధికారులు, అర్చకస్వాములు, స్థానాచార్యులు కంకణాలను ధరించారు.



### ఋత్విగ్వరణం:

కంకణధారణ తరువాత ఋత్విగ్వరణం నిర్వహించబడింది. బ్రహ్మోత్సవాలలో ఆయా వైదిక కార్యాలను నిర్వహించమని ఋత్వికులను ఆహ్వానిస్తూ వారికి దీక్షావస్త్రాలను అందజేసే కార్యక్రమానికే ఋత్విగ్వరణం అని పేరు.

### అఖండదీప స్థాపన :

తరువాత అఖండ దీపస్థాపన, వాస్తుపూజ, వాస్తు హెూమం జరిపించబడ్డాయి. వాస్తు హెూమం తరువాత మండపారాధన, పంచావరణార్చన, ప్రధాన కలశస్థాపన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు దంపతులు సహాయ కార్యనిర్వహణాధికారి హరిదాసు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
సాయంకాలం కార్యక్రమాలు

### అంకురార్పణ :

సాయంకాలం అంకురార్పణ జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రాంగణంలోని నిర్ణీత ప్రదేశంలోని మట్టిని సేకరించి సంప్రదాయబద్ధంగా యాగశాలకు తీసుకువస్తారు. తరువాత ఈ మట్టిని 9 పాలికలలో మూకుళ్లలో) నింపి దాంట్లో నవధ్యానాలు పోసి ఆ మట్టిని మొలకెత్తించేపనిని ప్రారంభిస్తారు. ఈ పాలికలలో రోజు నీరు పోసి నవధ్యానాలు పచ్చగా మొలకెత్తేలా చేస్తారు. ఈ విధంగా అంకురాలను ఆరోరింపజేసే కార్యక్రమం కాబట్టే దీనికి అంకురార్పణ అని పేరు.

### ధ్వజారోహణ :

అంకురార్పణ తరువాత జరిగే ధ్వజారోహణకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఆలయప్రాంగణంలోని ప్రధాన ధ్వజస్తంభం మీద పతావిష్కరణ చేయడమే "ధ్వజారోహణ". ఈ కార్యక్రమములో ఒక కొత్తవస్త్రం మీద పరమశివుని వాహనమైన నందీశ్వరుని, అష్టమంగళ చిత్రాలను చిత్రీకరిస్తారు. దీన్నే 'నందిధ్వజపటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన తాడును సిద్ధం చేస్తారు.ఈ నంది ధ్వజపటాన్ని ఊరేగింపుగా, ధ్వజస్తంభం వద్దకు తెచ్చి, చండీశ్వరస్వామి సమక్షములో పూజాదికాలను నిర్వహిస్తారు.ధ్వజారోహణలో భాగంగానే భేరీపూజ, కూడా నిర్వహించబడుతుంది. ఈ భేరీపూజలో డోలు వాద్యానికి పూజాదికాలు జరుగుతాయి. తరువాత నాదస్వరంపై ఆయా రాగాల ఆలాపనతో దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు.చివరగా ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే ఈ నంది పతాకమే సకల దేవతలకు, యక్ష, గంధర్వ గణాలకు ఆహ్వానం అన్నమాట. ఈ ఆహ్వానంతో విచ్చేసిన దేవతలకు నిర్ణీత స్థలాలు కేటాయించి రోజూ విధివిధానంగా వారికి నివేదన సమర్పిస్తారు.ఈ బ్రహ్మోత్సవాలలో సకల దేవతలు క్షేత్రములోనే ఉంటూ ఉత్సవాలను తిలకిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటున్నాయి.

### నేడు కార్యక్రమాలు

ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు, చండీశ్వరపూజ, మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, రుద్రహెూమం, సాయంకాల నిత్యహవనాలు జపాలు, పారాయణలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. ఈ ఉత్సవాలలో భాగంగా సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు భృంగివాహనసేవ ఊరేగింపు జరిపించబడుతుంది.

### పండక్కి ఊరికి వెళ్తున్నారా

# ఇల్లు జర భద్రం

**-పోలీసుల సూచనలను పాటించి**

**మీ ఇల్లును భద్రంగా ఉంచుకోండి**

**-తాండూర్ సిఐ శ్రీనివాసరావు**

**తాండూర్** తాళం వేసి పండక్కి ఊరికి వెళ్తున్నారా ఇల్లును జర భద్రంగా కాపాడుకోవాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిఐ మాట్లాడుతూ స్వగ్రామాన్ని వదిలి, జీవనోపాధి కోసం పట్టణాల్లో వుండే వారు, సంక్రాంతి పండగను కుటుంబ సభ్యులు బంధువుల సమక్షంలో పండగ జరుపుకోవడానికి, ఇంటికి తాళం వేసి తమ స్వగ్రామాలకు వెలతుంటారని, పండగ జరుపుకుని తిరిగి ఆనందం గా ఇంటికి వచ్చే సరికి ఇంటి తాళం పగుల గొట్టి, ఇంట్లో దొంగలు పడి, ఇంట్లో దాచుకున్నసొమ్ములు, బంగారునగలుదోచుకుని పోవ డం... ఆనందం ఆవిరై పోయి ఇంటి యజమానులు తీవ్ర ఆందళనకు గురి కావడం జరుగుతుంటుందన్నారు. పండక్కి తమ ఊర్లకు వెళ్ళే ప్రతి ఒక్కరు అన్ని జాగ్రత్తలు పాటించాలని పోలీస్ శాఖ తరపున సూచిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగకి ఊరికి వెళ్లాలనుకునేవారు సాధ్యమైనంతవరకు ఇల్లు ఖాళీ చేసి వెళ్ళకుండా, ఇంటి వద్ద ఎవరో ఒకరు ఉండేలా చూసుకోవాలని, ఒకవేళ ఇంటివద్ద ఎవరిని ఉంచే పరిస్థితి లేకపోతే, పక్క ఇంటివారినైనా తమ ఇంటి వైపు ఒక కన్ను వేసి ఉంచమని చెప్పాలన్నారు. ఊరికి వెళ్లేముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు, రూపాయలు, బంగారు ఆభరణములు ఉంచకుండా జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. వీలైతే బ్యాంకు లాకర్ లో నగదును, బంగారు ఆభరణములను దాచుకుని వెళ్లాలని సూచించారు. బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్న బంధువులు లేదా స్నేహితుల వద్ద దాచుకోవాలన్నారు. పండుగల వేళ బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజమని, ఆ సమయంలో బస్సు ఎక్కే క్రమంలో దొంగలు మీ పక్కన తోసుకుంటూ వెళ్లి మీ పాకెట్ లో ఉన్న డబ్బులు, మొబైల్ ఫోన్లు కొట్టివేయడం, మహిళల మెడలో నుండి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారని కావున బస్సు ఎక్కే సమయంలో మిమ్మల్ని తోసుకుంటూ వెళ్లే వారి పై దృష్టి పెట్టాలన్నారు. కొంతమంది తమ విలువైన బంగారు ఆభరణాలు, నగదు ఉన్న బ్యాగ్, పర్సును, సంచులు, సూట్ కేస్ లను బస్సు సీట్ లో ఉంచి, నీళ్ల బాటిల్ కొనుక్కోవడానికి, వాష్ రూమ్ కి వెళ్లడానికి లేదా టీ తాగి రావడానికి బస్సు సీట్ లో బ్యాగును వదిలి వెళ్తుంటారని, బస్సు సీటు బ్యాంకు లాకర్ కాదనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. సీటుపై ఆశ మొదటికే మోసం తెచ్చే అవకాశము ఉంటుందని కావున అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రతి పండుగకు పోలీస్ లు పలు సూచనలు ఇచ్చినప్పటికీనీ, కొంతమంది నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యం వహించి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల పలుమార్లు దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. పోలీసుల సూచనలను పాటించి మీ ఇల్లును భద్రంగా ఉంచుకోవాలని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె .శ్రీనివాసరావు తెలిపారు.

## దెందులూరులో టీడీపీ గెలుపు ఖాయం

**ఏలూరు** దెందులూరులో చింతమనేని అధ్యక్షతన టిడిపి నియోజకవర్గ సమన్వయ కమిటీ భేటీ అయింది. ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు చెన్నుపాటి గాంధీ తదితరులుహాజరయ్యారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దెందులూరులో టిడిపి జనసేన కూటమిని మరింత బలోపేతం చేసే దిశగా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. తెలుగుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరు. పార్టీలైన్ దాటితే ఎవరినైనా అధిష్టానం ఉపేక్షించదు. కనీసం సొంత గ్రామంలో కూడా మనుగడ లేని వ్యక్తులు, పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తులు కలిసి సమన్వయ కమిటీ సమావేశం అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కార్లకు పెద్ద జెండాలు కట్టుకుని తిరిగినంత మాత్రాన ఎవరు పెద్ద నాయకులు అయిపోరు – ప్రతి కష్టంలో కార్యకర్తలకు అండగా నిలవాలి. దెందులూరులో టిడిపి జనసేన కూటమి ప్రజల్లో బలంగా దూసుకుపోతుంది. కుప్పకూలిపోతున్న వైసిపికి పరోక్షంగా సాయం చేసేలా కొందరు వ్యక్తుల చర్యలువున్నాయి. పార్టీ సీనియర్స్ అనే నెపంతో పార్టీకి గోతులు తీసేవారితో పార్టీకి నష్టం. ×దెందులూరులో టీడీపీ మొత్తం కలిసి సింగిల్ లైన్ స్టేట్మెంట్ – "చింతమనేని ప్రభాకరే మా నాయకుడు." టిడిపి పార్టీ అంటే ఒక నిర్మాణాత్మక పార్టీ – సభ్యత్వం లేని వాళ్ళు వచ్చి అవాకులు చెవాకులు మాట్లాడితే ఉపేక్షించమని అన్నారు."గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అనేక పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి, అధికార పార్టీ పెట్టిన ఎన్నో తప్పుడు కేసులు సైతం ధైర్యంగా ఎదుర్కొని నిలిచి, దెందులూరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు అండగా నేనున్నాను అంటూ భరోసా ఇచ్చిన ఏకైక నాయకుడు చింతమనేని ప్రభాకర్ అని అన్నారు. ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే టిడిపి అధిష్టానం ఉపేక్షించదు – దెందులూరు సమన్వయ కమిటీ తీర్మానాన్ని పార్టీ అధిష్టానానికి అందించి తగిన క్రమ శిక్షణ చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని అన్నారు. దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు చెన్నుపాటి గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ గాలి బలంగా వీస్తుంది. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావడం, దెందులూరు నియోజకవర్గంలో చింతమనేని ప్రభాకర్ మరోసారి ఎమ్మెల్యే గా గెలవడం ఖాయమని అన్నారు.పార్టీ కార్యక్రమాల అమలులో దెందులూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో ఉంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై సీరియస్ చర్యలు ఉంటాయి – ఈ విషయంలో మండలపార్టీ, గ్రామ పార్టీ అధ్యక్షులు బాధ్యతలుతీసుకోవాలని అన్నారు.

## ఐపిఎస్ నవీన్ కుమార్ కుమారుడు అరెస్టు

**హైదరాబాద్** ఐపీఎస్ నవీన్ కుమార్, మాజీ ఐఏఎస్ బన్వర్ లాల్ మధ్య వివాదం మరింత ముదిరింది. తన ఇంటిని కబ్జా చేసే ప్రయత్నం చేశాడంటూ గతంలో సిసిఎస్ పోలీసులకు బన్వర్ లాల్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. నకిలీ పత్రాలు సృష్టించి తన నివాసాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేశాడు అంటూ ఆరోఇంచారు.

దీంతో గతంలో నవీన్ కుమార్ ను సిసిఎస్ పోలీసలు విచారణ చేసారు. ఇప్పటికే రెండుసార్లు నోటీసులు జారీ చేసారు. జూబ్లీహిల్స్ ప్రశాసననగర్ లో నవీన్ కుమార్ కుమారుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నవీన్ కుమార్ ఇప్పుడు తెలంగాణ పోలీస్ అకాడమీలో జాయింట్ డైరెక్టర్ పనిచేస్తున్నారు. ఇప్పటికే నవీన్ కుమార్ అన్న వదినలను పోలీసులు అరెస్ట్ చేసారు. తన ఇంటిని కబ్జా చేశారని ఐసిఎస్ నవీన్ కుమార్ పై ఫిర్యాదు నమోదయింది. గతంలో 41ఏ నోటీసులు జారీ చేసి నవీన్ కుమార్ ను సిసిఎస్ పోలీసులు విచారించారు.

## రైలులో గంజాయి రవాణా?. నలుగురు అరెస్టు

**సికింద్రాబాద్** లోకమన్య తిలక్ ఎక్స్ ప్రెస్ రైల్ లో అక్రమంగా ఒరిస్సా, విశాఖ పట్నం నుండి నగరానికి నిషేధిత గంజాయి తరలించి అమ్ముతున్న ఇద్దరు మహిళలు, ఇద్దరు యువకులను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వారినుండి రూ 12లక్షల విలువైన 48కిలోల గంజాయి, మూడు సెల్ పోన్ లు స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పవన్ కుమార్ తెలిపారు.

సికింద్రాబాద్ ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో అరక్కు చెందిన ఒకే కుటుంబంలోని తల్లి, కొడుకు, కోడలితో కలసి తక్కువ ధరకు గంజాయిని విశాఖలో కొనుగోలు చేసి హైదరాబాద్ లో ఎక్కువ రేటు అమ్మి డబ్బులు సంపాదించడం ప్రవృత్తిగా మార్చుకున్నారని అన్నారు. వీరిని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అవరణ లో సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసారని పేర్కొన్నారు. మరొక్క నిందితుడిని సికింద్రాబాద్ పరిసర ప్రాంతంలో మాతా గుడి వద్ద జిల్లా ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేసి అతని వద్ద 8కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అక్రమణలో వున్న భవనం కూల్చివేత

**హైదరాబాద్** బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 3లో మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి ఆక్రమణ లో ఉన్న ఖరీదైన ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలను అధికారులు కూల్చివేసారు. అక్రమంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు తో పాటు పక్కన భారీ ఎత్తున నిర్మించిన షెడ్లను షేక్ పేట్ మండల సిబ్బంది నేలమట్టం చేసారు. వైన్ షాపులో మద్యం కాసేపట్లో ఇతర ప్రాంతానికి తొలగిస్తామని షాపు నిర్వాహకులు రిక్వెస్ట్ చేయగా కొంత సమయం ఇచ్చారు...

### తిరుపతి ఎంపి అభ్యర్థిగా

# కోనేటి ఆదిమూలం

**- హర్షం ప్రకటించిన వైకాపా నేతలు**

**సత్యవేడు** తిరుపతి ఎంపీ అభ్యర్థిగా కోనేటి ఆదిమూలంను ప్రకటించడంపై వైఎస్ఆర్సిపి నాయకులు గంగమ్మకు పూజలు జరిపారు. తిరుపతి వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీపై కమాండ్ ప్రకటించిన నేపథ్యంలో వైఎస్ఆర్సిపి నాయకుల్లో హర్షం వ్యక్తమవుతున్నాయి.ఇందులో భాగంగానే శుక్రవారం ఉదయం స్థానిక జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు వైసిపి నాయకులు సత్యవేడు పట్టణం గంగ మెట్ట వద్ద గంగమ్మకు పూజలు చేశారు.ఈ నేపథ్యంలో గంగమ్మ దేవతకు 108 కొబ్బరికాయలు కొట్టారు. అలాగే సత్యవేడు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరుపతి ప్రస్తుత ఎంపీ డాక్టర్ గురుమూర్తిని ప్రకటించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం మండల కన్వీనర్ సోమశేఖర్,మాస్టర్ స్కూలు కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మునివేలు,గ్రామ సర్పంచులు రూబెన్,గోవింద స్వామి,రవిరెడ్డి,ప్రభుత్వ ఆస్పత్రి సలహా సంఘం సభ్యులు గోవిందస్వామి,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, వైఎస్ఆర్సిపి మండల నాయకులు శ్రీనివాసులు రెడ్డి,సన్నాసయ్య, పలని,రాబర్ట్,టెంకాయలు కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అఖిలప్రియ వ్యాఖ్యాలు విడ్డూరం

**నంద్యాల** టిడిపి సీనియర్ నేత ఏవీ సుబ్బా రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ ఆరోపించే కోవర్టును నేనే. ఆళ్లగడ్డ సీటు గురించి చంద్రబాబు చెవిలో చెప్పాడని అఖిలప్రియ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. భూమా అఖిల ప్రియకు టికెట్టే కన్ఫామ్ కాలేదు ఆమె ఎలా చెప్తాది. టికెట్ విషయంలో టిడిపి అధినేత బహిరంగంగానే ప్రకటిం చేవాడు కదా!! ఆళ్లగడ్డ నుండి పోటీ చేయాలని ఎప్పటి నుండో ఆసక్తిగా ఉంది. పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆళ్లగడ్డ నుండి పోటీ చేస్తా,భారీ మెజార్టీతో గెలుస్తానని అన్నారు.పార్టీపై గౌరవంతోనే ఆళ్లగడ్డ సభకు వెళ్లలేదు, భయపడి కాదు. భూమా అఖిలప్రియ అల్టిమేటంకు, బెదిరింపులకు భయపడను. సమిష్టి కృషి వల్లనే ఆళ్లగడ్డలో బాబు సభ సక్సెస్ అయిందని అయన అన్నారు.

## ఆటో, లారీ ఢీ.. దంపతుల మృతి

**రైల్వే కోడూరు.:** రైల్వే కోడూరు మండలంలోని రాఘవరాజుపురం వద్ద ఆటో, లారీ ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందారు. మృతి చెందిన వారు కొండూరు మండలం ఎలక్షర్ల గ్రామానికి చెందిన భార్గవ్ అతని భార్య చిన్ని గా గుర్తించారు. వీరి ఇరువురికి ఏడు నెలల క్రితమే వివాహమైనట్లు సమాచారం. ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని అక్కడికక్కడే భార్గవ్, చిన్ని ప్రాణాలు కోల్పోయారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద కారణాలను ఎస్పై డాక్టర్ నాయక్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని అన్నారు.

## యువతి మిస్సింగ్‌పై కేసు నమోదు చేయని పోలీసులు

**- హబీబ్ నగర్ పోలీసు స్టేషన్‌లో సీపీ పరిశీలన**

**హైదరాబాద్** ఈనెల 8వ తేదీన హబీబ్ నగర్ లో యువతి మిస్సింగ్ అయింది. యువతి సోదరుడు పదో తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా హబీబ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేయలేదు. విషయం తెలిసిన హైదరాబాద్ సిపి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా పోలీస్ స్టేషన్ కి వెళ్లి కేసు వివరాలను పరిశీలించారు. మొయినాబాద్ లో చనిపోయిన యువతి హబీబ్ నగర్ చెందిన యువతీగా గుర్తించారు. శుక్రవారం కొరకు కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు హబీబ్ నగర్ పోలీసులు. సీపీ మాట్లాడుతూ కేసుపై విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. హబీబ్ నగర్ పోలీసుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తామని సిపి అన్నారు.

## పార్టీ కార్యకర్తలు

# చెప్పినట్లు నడుస్తా

**ఆలూరు** ఆలూరులో మంత్రి జయరాం వైకాపా నేతలతో భేటీ అయ్యారు. 15ఏళ్ళుగా సహకరించిన కార్యకర్తలకు ఎంతో రుణపడి ఉంటా. మంత్రిగా నేను ఏనాడూ గొడవలకు ప్రోత్సహించలేదు. నేను కర్నూలు ఎంపీ టిక్కెట్ జేబులో పెట్టుకుని వచ్చాను. కార్యకర్తలు అభీష్టం మేరకే నడుచుకుంటానని అన్నారు.మీ నిర్ణయం పైనే నా రాజకీయ భవిష్యత్ కార్యాచరణ ఉంటుంది. రెండు నెలలు సమయం ఉంది. నన్ను ఎంపీగా వెళ్లమంటారా లేదా అనేది మీరే తేల్చండి. అభ్యర్థులు ఖరారు తేసినంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నామినేషన్ వేసిన తర్వాత సైతం అభ్యర్థులను మార్చిన సంఘటనలు ఆనేకం చూశాం. కార్యకర్తలు అదేశింస్తే ఆనేక దారులు ఉన్నాయి. మీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని .మంత్రి జయరాం అన్నారు. ..

## నటుడు వీర భద్రయ్యకు 'మనం సైతం' కాదంబరి కిరణ్ సాయం



ఆయన మానవత్వం గుండె గుండెను తాకుతోంది.. నిస్సహాయకులకు 'మనం సైతం' అంటూ ఆదుకుంటున్నారు. ఆపద వచ్చిన వారి వద్దకి ఆయనే వెళ్లి అండగా నిలబడుతున్నారు. విపత్కర పరిస్థితులు ఎదురవుతే అక్కడ ఆయన ప్రత్యక్షమవుతారు. చేతనైన సాయం కోసం ఎప్పుడైనా, ఎవరికైనా, ఎక్కడైనా.. మనం సైతం! అంటూ సాయం చేస్తున్నారు మనసున్న మారాజు సినీ నటుడు,'మనం సైతం' ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్. తాజాగా సినీ, టీవీ నటుడు డీ. వీరభద్రయ్యకు ఆర్థిక సాయం చేశారు. హైదరాబాద్: సినీ నటుడు,'మనం సైతం' ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం చాటుకున్నారు. ప్రమాదానికి గురై ఆందోళనకరమైన పరిస్థితుల్లో హస్పిటల్‌లో చేరిన సినీ, టీవీ నటుడు డీ. వీరభద్రయ్యకు రూ. 25,000 చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. వీరభద్రయ్యకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా ఈ సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీ. వీరభద్రయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ వారిలో ధైర్యం నింపారు. ఇలా నిరంతరం దాతృత్వం కొనసాగిస్తున్న ఆయన మానవత్వానికి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా కాదంబరి కిరణ్ సినీ పరిశ్రమలో పేద కార్మికులకు, అవసరాల్లో ఉన్న పేదలకు సహాయం చేయడానికి 'మనం సైతం'(ఓజీనిజీఎ రాజీతిబిష్టజీఎ) అనే ఫౌండేషన్ స్థాపించారు. పదేళ్లుగా 'మనం సైతం' ఫౌండేషన్ ద్వారా కాదంబరి కిరణ్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

# పొలాల మధ్య గ్యాస్ లీక్

**రాజోలు** అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మందిరం పాశర్లపూడి పంట పొలాల మధ్యలో ఓఎన్జీసీ గ్యాస్ స్వల్పంగా లీక్ అయింది. పాశర్లపూడి నుండి తాటిపాక జిసిఎస్ కు వెళ్లే పైపులను స్వల్ప లీక్ కావడంతో రైతు శివ అధికారులకు సమాచారం ఇచ్చాడు. తరచూ పంట పొలాల మధ్య ఆయిల్, గ్యాస్ లీక్ అవ్వడం వల్ల పంట పొలంలో నష్టం వాటిల్లుతుందని బాధితుడు అన్నాడు.

## డబ్బులు కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- రైతు బంధు, పింఛన్ లు ఇవ్వని బ్యాంకర్లు**

**- నిరసన వ్యక్తం చేసిన మహిళ సభ్యురాళ్లు**

**పెద్దపల్లి** మండలంలోని కాపులపల్లి గ్రామంలో మహిళ సంఘాల సభ్యురాళ్లు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించిన రూపాయలను గ్రామ సిఏ లక్ష్మి, సి ఆర్పీ, కనగర్తి గ్రామ సర్పంచ్ పర్స స్వప్న లు 26 లక్షలు కాజేసినా కూడా అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని శుక్రవారం గ్రామంలో మహిళలు ఆందోళన వ్యక్తం చేసారు. మహిళ సంఘంలో ఉన్న సభ్యురాళ్లకు రైతు బంధు, పింఛన్ లు తీసుకుందామంటే బ్యాంకు అధికారులు అప్పులు ఉన్నారంటు కోతలు విధిస్తున్నారని మహిళలు పేర్కొన్నారు. వెంటనే ఉన్నత అధికారులు కాజేసిన రూపాయలను రికవరీ చేసి, కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేసారు. రోజంతా కూలి పని చేసి డబ్బులు కడితే లెక్కలు చూపించకుండా సిఏ, సిఆర్పీ లు వాడుకొని ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. బ్యాంకులో డబ్బులు జమ చేసుకుందామంటే భయంగా ఉందన్నారు. వెంటనే వారి నుండి డబ్బులు రికవరీ చేసి కొత్త రుణాలు అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేసారు.

## నేడు మంథనిలో నియోజకవర్గ సాయి సమీక్ష సమావేశం

**- హాజరుకానున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మంథని** మంథని నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై శనివారం ఉదయం జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో మంథనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరుకాన్నారు. ఉదయం 10 గంటలకు మంథని పట్టణంలోని లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ నిర్వహించనున్నారు. అదేవిధంగా ఉదయం 8 గంటలకు రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయప్రారంభోత్సవం, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 9:30 నిమిషాలకు మంథని టౌన్ లో గంగాపురి వద్ద నూతనంగా నిర్మించిన ఎస్ఆర్ సినిమా థియేటర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మంథని మండలం నాగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ, కమ్యూనిటీ హాల్, సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంటకు కొయ్యూరు నుండి కాటారం మరియు మహాదేవపూర్ వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయోత్సవ ర్యాలీలలో సైతం మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంతున్నారు.

## తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

**- కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్**



**జగిత్యాల** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్ అన్నారు.శుక్రవారం జిల్లా లోని కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ బొమ్మెన గ్రామ శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన సదస్సు,బొమ్మెన గ్రామ సీనియర్ సిటిజెన్ల అసోసియేషన్ శాఖ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులుగా కోరుట్ల ఆర్డీవో సోమ రాజేశ్వర్, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆర్డీవో మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని ,వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు.వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు.సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తమదేనన్నారు. తమ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. .ఆదర్శ ప్రజా ఆర్డీవో గా కోరుట్ల ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని, వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు..గతంలో కోరుట్ల,కతలాపూర్,మేడి పల్లి మండలాల్లో పరిష్కారం అయిన కేసులను వివరించారు.ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు కొత్త ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,తహసీల్దార్ ముంటాజోద్దీన్,ఎం.పి.డి.ఓ.జనార్దన్,జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు సతీష్ రాజ్,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం ,ఉపాధ్యక్షుడు ఎం.డి.సైఫోద్దీన్,రాజయ్య, కథలపూర్,మండల బొమ్మెన గ్రామ అధ్యక్షుడు అల్లూరి బాపు రెడ్డి,కార్యదర్శి అల్లూరి దేవారెడ్డి, సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగనన్నకు ఓట్లు వేస్తేనే మీరు గెలుస్తారు

**- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి**

**తిరుపతి :** రానున్న ఎన్నికల్లో జగనన్నకు ఓట్లు వేస్తేనే మీరు గెలుస్తారని ప్రజలనుద్దేశించి టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి పట్నూల్ వీధి, సరోజినిదేవి రోడ్డు సచివాలయాల వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగనన్నే ఎందుకు కావాలంటె కార్యక్రమంలో భూమన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు గత చరిత్ర అంతా సంక్షేమ పథకాలను రద్దు చేయడమే అనే విషయం మరవకండి అని భూమన పేర్కొన్నారు. రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని, అధికారం కోసమే పథకాలు వేసే చంద్రబాబును ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్ళీ గెలిపించుకుందామని విజ్ఞప్తి చేసారు. పట్నూలు వీధి సచివాలయ పరిధిలోనే ప్రజలకు పథకాల ద్వారా 30.60 కోట్ల రూపాయలు జగనన్న ఇచ్చారని, రాజన్న పార్క్ సచివాలయ పరిధిలో 29 కోట్ల రూపాయలు జగనన్న ఇచ్చారని, రాష్ట్ర ప్రజలకు మూడు లక్షల యాభై కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. తిరుపతిలోనే జగనన్న 1,700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, రాష్ట్రమంతా ప్రజలకుచంద్రబాబు ఇచ్చింది 1,700 కోట్ల రూపాయలే అనే విషయం ప్రజలంతా గుర్తుంచుకోవాలన్నారు. జగనన్న ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చడం జరిగిందన్నారు. జగనన్న ఆశీస్సులతోనే తిరుపతి దేశంలోనే ఆదర్శ నగరంగా అభివృద్ధి చెందిందన్నారు. టీటీడీ ఉద్యోగులు అందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనని, టీటీడీలో ఏడున్నర వేల మంది ఉద్యోగస్తులకి ఇళ్ల పట్టాలు ఇప్పించడం జరిగిందని, పారిశుధ్య కార్మికులకు జీతం 6 వేల రూపాయలు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఏడాదికి మూడు శాతం చొప్పున జీతాలు పెంచడం జరిగిందన్నారు. లడ్డూ తయారు చేస్తున్న 600 మంది బ్రాహ్మణులకు ఒక్కొక్కరికి పదేసి వేల రూపాయల చొప్పున జీతం పెంచడం జరిగిందన్నారు. నాయీ బ్రాహ్మణుల జీతాలు కూడా పెంచామని, తిరుపతిలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా మరింత అభివృద్ధి జరగాలంటె జగన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బస్వా గీత, కుడితి సుబ్రమణ్యం, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, తాతయ్యగుంట చైర్మెన్ కట్టా గోపి యాదవ్, బస్వా బాలసుబ్రమణ్యం, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోపై మండిపడ్డ ఎమ్మెల్యే

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా పూడూరు మండల ఎంపిడిఓ పై పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు.సమస్యలు అడిగేందుకు వచ్చిన ప్రజలతో కర్కశంగా మాట్లాడుతున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ తీరుపై తనకు ఫిర్యాదులు వచ్చాయని... తన దగ్గర రికార్డులు కూడా ఉన్నాయన్న ఎమ్మెల్యే నేరుగా ఎంపిడిఓ కు చెప్పారు.పని చేయడం ఇష్టం లేకపోతే ట్రాన్స్ఫర్ కు సిద్దంగా ఉండాలని హెచ్చరించారు. పని చేయని వారిని పక్కకు తప్పించాలని స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారని ఎమ్మెల్యే స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.తీరు మారకపోతే చర్యలు తప్పవని తేల్చేశారు. పూడూరులో కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ చెక్కుల పంపిణీ లో భాగంగా ఎంపిడిఓ పై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గంజాయి స్వాధీనం.. ఐదుగురు అరెస్టు

**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ క్రాస్ వద్ద గంజాయి తరలిస్తున్న ఐదుగురు యువకులను ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసారు. పది లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం చేసారు. ఐదుగురు నిందితుల్లో ఇద్దరు బిటెక్ విద్యార్థులు, ఒకరు సాఫ్ట్వేర్ ఉద్యోగి వున్నారు. ఘట్ కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఘట్ కేసర్ క్రాస్ వద్ద ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మల్లయ్య అధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కాకినాడ నుండి సతీష్ అనే వ్యక్తి వాగన్ ఆర్ కారులో హైదరాబాద్ కి గంజాయి తరలిస్తుండగా తనిఖీలలో కారులో గంజాయి దొరికింది. అక్కడే మరో టీవిఎస్ స్టార్ బైక్ పై గంజాయి తరలిస్తున్న ప్రణీత్, సదానందంలకు అదుపులోకి తీసుకోగా వారి వద్ద గంజాయి దొరికింది. ఈ కేసులో మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. మొత్తం పది లక్షల రూపాయల విలువ చేసే పది కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు, ఐదుగురు నిందితుల్ని రిమాండ్ కి తరలించనున్నట్లు మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్‌లో మంత్రి తుమ్మల తనిఖీలు

**ఖమ్మం** ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో మిర్చి ధర తగ్గిందనే వార్తలు రావడంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు.మార్కెట్ మొత్తం కలియ దిరుగుతు రైతులను ధరల విషయాలు అడిగి తెలుసుకున్నారు.జెండా పాట 20 వేలు అని మొక్కుబడిగా కొనుగోలు చేసి ఆ తరువాత వివిధ కారణాలు చెప్పి 15 వేలకు కొంటున్నారని రైతులు తుమ్మల దృష్టికి తీసుకు వచ్చారు.కొంత మిర్చిని 10 వేలకు కూడా కొంటున్నారు. రైతు విషయం నిలదీస్తే కొనకుండా వెళ్తున్నారని రైతుకు వాపోయారు. దానితో మంత్రి మార్కెట్ అధికారులను, కొనుగోలుదారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యత ఎవరు పరిశీలిస్తారు అధికారి ఎక్కడని రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని తుమ్మల హెచ్చరించారు.. ..

## కుక్కల దాడి నుండి జింకను కాపాడిన గ్రామస్తు

**నిర్మల్** నిర్మల్ జిల్లా పెంబి మండలం నాగపూర్ గ్రామంలోకి వచ్చిన జింకా అడవి కుక్కలు దాడి చేయడానికి వెంబడించిగా గ్రామంలోకి పరుగులతో వచ్చింది. గమనించిన స్థానికులు జింకను పట్టుకొని వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఖానాపూర్ రేంజ్ ఆఫీసర్ వినాయక్ తన సిబ్బందిని పంపించి జింకను హాస్పిటల్ కు తరలించారు. జింక వెనుక కాలుకి చిన్న గాయం అయింది . జింకకు చికిత్స అందించి అటవీ ప్రాంతాల్లో వదిలేస్తామని అధికారులు తెలిపారు.

## బాగులవాడ రామాలయంలో ఘనంగా కుడారై ఉత్సవం

**నిర్మల్** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా 27వ రోజు కుడారై ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ వాల్మీకి నగర్ రామాలయంలో, ప్రాచీన పుణ్యక్షేత్రమైన శ్రీ దేవరకోట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఒక వంద ఎనిమిది గంగాలలో పాయసాన్ని స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఉదయం నుండే ఆలయాలకు చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

## తిరుమల శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు. రాత్రి తిరుమల కి వెళ్లి ఇవాళ స్వామి వారికి జరిగే నైవేద్యం విరామం సమయంలో ఆలయం లోకి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, నేషనల్ కమిషనర్ మెంబర్ ఆఫ్ సఫాయి కర్మచార, టిఎస్ ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ ఎమ్మెల్సీ ఎల్ రమణ దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు దగ్గరుండి దర్శనం ఏర్పాట్లు చేయడం జరిగింది.

## పల్లెకు పోదాం... ఛలో..ఛలో

**నల్గొండ :** సంక్రాంతి పండుగకు పల్లెలు సిద్ధమవుతున్నాయి. ఉపాధి నిమిత్తం పట్టణాలకు వచ్చిన వారు తమ సొంతూరికి ఉత్సాహంగా పయనమవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పలు కూడళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోతుంది. టోల్ గేట్స్ వద్ద హ్యాష్ ట్యాగ్ ఉన్నా.. నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. పంతంగి వద్ద టోల్ ప్లాజా దాటేందుకు దాదాపు 10 నుంచి 15 నిమిషాలకు పైనే పడుతోంది. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు జీఎమ్మార్ 30 మంది అదనపు సిబ్బందిని నియమించింది. వారు మండల పరిధిలోని దండు మైలారం, దండు మల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి క్రాసింగ్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. అలాగే, కొర్లపహాడ్, మాద్గులపల్లి వద్ద వాహనాల రద్దీ నెలకొనగా.. అదనపు టోల్ బూత్స్ ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ కొంత మేర తగ్గింది. మొత్తం 18 టోల్ బూత్స్ ఉండగా విజయవాడ మార్గంలోనే 10 బూత్స్ తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రధాన టోల్ ప్లాజాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అటు, ప్రధాన బస్టాండ్లలోనూ రద్దీ నెలకొంది. ప్లాట్ ఫామ్స్ కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు తరలివస్తున్నారు.ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రతి 20 కి.మీ ఓ క్రేన్, 30 కి.మీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా వాట్సాప్ నెంబర్ 8712662111ను సంప్రదించాలని భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాహనదారులకు ఏ సమస్య ఉన్నా 1033ను సంప్రదించాలని పేర్కొన్నారు.అటు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. తెలంగాణ నుంచి 4.484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీఎస్ఆర్టీసీ సైతం హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,725 బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తరువాత 1,500 బస్ సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. వీటికి అదనంగా మరో 1000 బస్సులను నడపనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు చెప్పారు. అలాగే బెంగళూరు, చెన్నైల నుంచి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితోపాటు విజయవాడ నుంచి కర్నూలు, అనంతపురం, తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

## 4 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ :** ఉత్తరాదిలో ఈ సారి చలి ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. దాదాపు నెల రోజులుగా వణికిపోతున్నారు అక్కడి ప్రజలు. ముఖ్యంగా ఢిల్లీ వాసులు ఇంట్లో నుంచి బయటకు అడుగు పెట్టే పరిస్థితే లేకుండా పోయింది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఇవాళ ఉదయం (జనవరి 12) అత్యంత కనిష్ఠంగా 3.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. విజిబిలిటీ పూర్తిగా పడిపోయింది. ఫలితంగా ఫ్లైట్స్, రైళ్ల సేవలకు అంతరాయం కలిగింది. ఇప్పటికే ఇండియన్ రైల్వేస్ కీలక ప్రకటన చేసింది. దాదాపు 23 రైళ్లు ఆరు గంటల పాటు ఆలస్యంగా నడుస్తాయని వెల్లడించింది. పొగమంచు కారణంగా అంతరాయం కలిగినట్టు ప్రకటించింది. అటు ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కూడా కీలక ప్రకటన చేసింది. విజిబిలిటీ లేకపోవడం వల్ల ఫ్లైట్స్ సర్వీస్‌లను నిలిపివేసినట్టు వెల్లడించింది. కొద్ది గంటల పాటు ఆలస్యం జరిగే అవకాశముందని తెలిపింది. ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. ఫ్లైట్స్‌కి సంబంధించిన ఏ సమాచారం కావాలన్నా ముందుగా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. అటు ఉత్తరాదిలోనే కాకుండా...ఈశాన్య రాష్ట్రాల్లోనూ చలి చంపుతోంది. కొన్ని చోట్ల దట్టమైన పొగ మంచు కమ్ముకుంది. ఒకరికొకరు ఏ మాత్రం కనిపించడం లేదు. ఢిల్లీలో ఓ రోజు క్రితం కనిష్ఠంగా 5.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. గరిష్ఠంగా 18 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఢిల్లీతో పాటు పంజాబ్‌లోనూ పొగమంచు కమ్మేసింది. మరి కొన్ని గంటల పాటు ఇవే పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. హరియాణా, ఛండీగఢ్‌లో మరో నాలుగు రోజుల పాటు పొగ మంచు ఇలాగే కమ్ముకుంటుందని వెల్లడించింది. అటు ఉత్తరప్రదేశ్‌లోనూ మూడు రోజుల పాటు ఇవే పరిస్థితులు కొనసాగనున్నాయి. వెస్ట్‌బెంగాల్, ఒడిశా, జమ్ము, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, బిహార్, సిక్కిం, మధ్యప్రదేశ్, అసోం, మేఘాలయా, మిజోరం, త్రిపురలో మరో మూడు రోజుల పాటు తీవ్రమైన చలిగాలులు వీస్తాయని ఎఓఆ వెల్లడించింది. పంజాబ్‌లోని మొహాలీలో భారత్ అఫ్గనిస్థాన్ మధ్య ౨20 మ్యాచ్ జరిగింది. అక్కడ చలికి ప్లేయర్స్ అంతా వణికిపోయారు. స్వెటర్‌లు, మంకీ క్యాప్‌లు పెట్టుకున్నారు. చలితో తెగ ఇబ్బందులు పడ్డారు.

## మూడు లిస్ట్‌లు పూర్తి... నాలుగో దానిపై ఉత్కంఠ

**విజయవాడ :** వై నాట్ 175'.. ఇదీ ప్రస్తుతం సీఎం జగన్ నినాదం. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసిన వైసీపీ పలువురు సిట్టింగులకు సైతం షాకిచ్చింది. సామాజిక సమీకరణలు, సర్వేల ఆధారంగా గెలుపు గుర్రాలంటూ పలు చోట్ల కీలక మార్పులు చేసింది. కొన్ని చోట్ల వారు ప్రాతినిథ్యం వహిస్తోన్న చోటు నుంచి కాకుండా వేరే చోటు నుంచి బరిలోకి దింపాలని నిర్ణయించింది. గత ఎన్నికల్లో ఎంపీలుగా పోటీ చేసిన వారికి ఈసారి ఎమ్మెల్యేలుగా పోటీ చేసేలా ఆదేశాలిచ్చింది. పలువురు మంత్రులు సైతం ఈ జాబితాలో ఉన్నారు. తొలి జాబితాలో 11 నియోజకవర్గాలకు ఇంఛార్జీలను మార్చగా, రెండో జాబితాలో 27 మంది పేర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. తాజాగా 21 మందితో మూడో జాబితాను విడుదల చేయగా.. ఇప్పుడు నాలుగో జాబితాపై టెన్షన్ నెలకొంది. అయితే, సంక్రాంతి దృష్ట్యా ఈ జాబితాను పండుగ తర్వాతే విడుదల చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అసంతృప్తుల స్వరం మరోవైపు, రిలీజ్ చేసిన జాబితాల్లో తమకు స్థానం దక్కకపోవడంతో కొందరు కీలక నేతలు పార్టీ అధిష్టానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఇంత కష్టపడ్డా సర్వేల పేరుతో తమకు సీటు నిరాకరించారంటూ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. పెనుమలూరులో పార్థసారధి తన స్థానాన్ని మంత్రి జోగి రమేశ్ కు కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన ఈ నెల 21న టీడీపీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇదే కోవలో రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సైతం ఉన్నారు. అలాగే, కాకినాడకు చెందిన ఎమ్మెల్యే పెండెం దొరబాబు సైతం తన సీటును వంగాగీతకు కేటాయించడంతో అక్కడ బల నిరూపణకు సిద్ధమయ్యారు. ఏలూరుకి సంబంధించి ఎలీజా సైతం పార్టీ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో పొమ్మనలేక పొగ పెడుతున్నారని మండిపడ్డారు. అయితే, పార్టీలో నేతలందరికీ సముచిత స్థానం ఉంటుందని, ఎవరూ తొందరపడవద్దని అధిష్టానం, కీలక నేతలు బుజ్జగిస్తున్నా కొందరు పట్టించుకోవడం లేదు. తమ కష్టానికి ప్రతిఫలం లేదంటూ చాలా మంది తమ దారి తాము చూసుకుంటున్నారు. ఈ క్రమంలో నాలుగో జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**11 మందితో ఫస్ట్ లిస్ట్** గుంటూరు పశ్చిమ – విడదల రజని, మంగళగిరి – గంజి చిరంజీవి, ప్రత్తిపాడు – బాలసాని కిషోర్ కుమార్, కొండెపి – ఆదిమూలపు సురేష్,
వేమూరు – వరికూటి అశోక్ బాబు, తాడికొండ – మేకతోటి సుచరిత, సంతనూతలపాడు – మేరుగు నాగార్జున, చిలకలూరిపేట – మల్లెల రాజేశ్ నాయుడు
, అద్దంకి – పాణెం హనిమిరెడ్డి, రేపల్లె – ఈవూరు గణేష్, గాజువాక – వరికూటి రామచంద్రరావు
**27 మందితో రెండో జాబితా** అనంతపురం ఎంపీ – మాలగుండ్ల శంకరనారాయణ, హిందూపురం ఎంపీ – జోలదరాశి శాంత , అరకు ఎంపీ (ఎస్టీ) – కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రాజాం (ఎస్సీ) – డాక్టర్ తాలె రాజేష్ , అనకాపల్లి – మలసాల భరత్ కుమార్
, పాయకరావు పేట (ఎస్సీ) – కంబాల జోగులు, రామచంద్రాపురం – పిల్లి సూర్యప్రకాష్, పి.గన్నవరం (ఎస్సీ) – విప్పర్తి వేణుగోపాల్, పిఠాపురం – వంగ గీత , జగ్గంపేట – తోట నరసింహం , ప్రత్తిపాడు – వరుపుల సుబ్బారావు, రాజమండ్రి సిటీ – మార్గాని భరత్
, రాజమండ్రి రూరల్ – చెల్లుబోయిన వేణుగోపాలక్రిష్ణ , పోలవరం (ఎస్టీ) – తెల్లం రాజ్యలక్ష్మి , కదిరి – బీఎస్ మక్బూల్ అహ్మద్ , ఎర్రగొండపాలెం (ఎస్సీ) – తాటిపర్తి చంద్రశేఖర్, ఎమ్మిగనూరు – మాచాని వెంకటేష్, తిరుపతి – భూమన అభినయ రెడ్డి , గుంటూరు ఈస్ట్ – షేక్ నూరి ఫాతిమా, మచిలీపట్నం – పేర్ని క్రిష్ణమూర్తి (కిట్టు) , చంద్రగిరి – చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, పెనుకొండ – కేవీ ఉషశ్రీ చరణ్ , కళ్యాణదుర్గం – తలారి రంగయ్య , అరకు (ఎస్టీ) – గొడ్డేటి మాధవి , పాడేరు (ఎస్టీ) – మత్స్యరాస విశ్వేశ్వర రాజు , విజయవాడ సెంట్రల్ – వెల్లంపల్లి శ్రీనివాస రావు , విజయవాడ వెస్ట్ – షేక్ ఆసిఫ్ 21 మందితో మూడో జాబితా
**ఎమ్మెల్యే అభ్యర్థులు :** ఇచ్ఛాపురం – పిరియా విజయ , టెక్కలి – దువ్వాడ శ్రీనివాస్, చింతలపూడి (ఎస్సీ) – కంభం విజయరాజు , రాయదుర్గం – మెట్టు గోవింద్ రెడ్డి , దర్శి – బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, పూతలపట్టు (ఎస్సీ) – మూతిరేవుల సునీల్ కుమార్, చిత్తూరు – విజయానంద రెడ్డి , మదనపల్లె – నిస్సార్ అహ్మద్, రాజంపేట – ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి , ఆలూరు – బూసినే విరూపాక్షి , కోడుమూరు (ఎస్సీ) – డాక్టర్ సతీష్, గూడూరు (ఎస్సీ) – మేరిగ మురళి , సత్యవేడు (ఎస్సీ) – మద్దిల గురుమూర్తి , పెనమలూరు – జోగి రమేశ్ , పెడన – ఉప్పాల రాము .
ఎంపీ అభ్యర్థులు వీరే విశాఖపట్నం ఎంపీ – బొత్స ఝాన్సీ , విజయవాడ – కేశినేని నాని , శ్రీకాకుళం – పేరాడ తిలక్ , కర్నూల్ ఎంపీ – గుమ్మనూరి జయరాం , తిరుపతి ఎంపీ – కోనేటి ఆదిమూలం, ఏలూరు – కారుమూరి సునీల్ కుమార్ యాదవ్. అటు, ప్రస్తుతం ఇచ్ఛాపురం జడ్పీటీసీగా ఉన్న ఉప్పాడ నారాయణమ్మను శ్రీకాకుళం జడ్పీ ఛైర్మన్ గా నియమిస్తూ అధిష్టానం ఆదేశాలిచ్చింది.

## కిటకిటలాడుతున్న బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు

**సికింద్రాబాద్..** సంక్రాంతి పండుగ, సెలవులను పురస్కరించుకొని నగరవాసులంతా సొంతూళ్లకు వెళ్ళడానికి సిద్ధమయ్యారు.. వీరి రద్దీతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ల కిటకిటలాడుతున్నాయి. రైల్ లో, బస్ లో బెర్త్ ల కోసం ప్రయాణికుల తోపులాటలు, వాగ్వివాదాలతో దద్దరిల్లుతున్నాయి. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ప్రత్యేక రైల్లు నడుపుతున్నట్లు రైల్వే శాఖ పేర్కొంది.. జూబ్లీ బస్ స్టేషన్ నుండి వివిధ జిల్లాలకు వెళ్లే ప్రయాణికులు సైతం తరలివస్తుండడంతో రద్దీ నెలకొంది.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ జూబ్లీ బస్ స్టేషన్కు ప్రయాణికుల తాకిడి పెరగడంతో ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు.

## ఇదీ బీఆర్ఎస్ నేత కూతురి నిర్వాకం



**కామారెడ్డి :** విధులకు దుమ్మా కొడుతూ జీతం మెక్కుతున్న డాక్టరమ్మ భాగోతం బయటపడింది. ఓ బీఆర్ఎస్ నేత కూతురు జోహా ముజీబ్ దేవునిపల్లి పి.హెచ్.సిలో మెడికల్ ఆఫీసర్ గా నియామకం జరిగింది. ఇక్కడ విధులకు హాజరుకాకుండానే హైద్రాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు.అయినా, నెలల తరబడి విధులకు హాజరుకాకున్న వచ్చినట్టుగా రిజిష్టర్ లో సంతకాలు వున్నాయి. గమనించిన స్థానికులు కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. దాంతో కలెక్టర్ విచారణ కు ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీలో మెడికల్ ఆఫీసర్ భాగోతం బయటపడింది. విచారణ అధికారి వచ్చేసరికి రిజిష్టర్ లో సీఎల్ గా సంతకం మారింది. విచారణ అధికారి వచ్చేలోపు సిబ్బంది సంతకాలను తారుమారు చేసారు.

## అలిశెట్టి సాహిత్యం సమాజ హితం

**– ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**– జగిత్యాలలో జయంతి, వర్ధంతి వేడుకలలో పలువురు నివాళులు**



**జగిత్యాల** తెలంగాణ అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ అని, ఆయన రచనలు భవిష్యత్తు తరాలకు అక్షర కరదీపికలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం జగిత్యాల పట్టణ అంగడి బజార్ లో అలిశెట్టి విగ్రహం వద్దఅలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి నేటి నిర్వహించగా, ఈ సందర్భంగా అలిశెట్టి ప్రభాకర్విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత– సురేష్ ,తోపాటు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు..ఆనంతరం జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజం కోసం తండ్లాడిన అలిశెట్టి జయంతి, వర్ధంతి ఒకటేరోజు కావడం యాదృచ్ఛికమే అయినా, మరణం నా చివరి చరణం కాదని ఆయన చేసినధోరోదాత్త ప్రకటన ప్రతి లక్ష్యసాధకుడికి స్ఫూర్తి నింపాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకొని పోవాలనిసూచించారు.. అలిశెట్టి ప్రభాకర్ జగిత్యాల కు చెందిన వారు కావడం మన అదృష్టమన్నారు. ఆయన రచించిన కవితలు జనాన్ని జాగృతం చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానికకౌన్సిలర్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ అనిల్ బాబు,డీఈ రాజేశ్వర్,నాయకులు బాలే శంకర్ ,వల్లేపు మొగిలి, తాండ్ర సుధీర్,గౌరీ శ్రీనివాస్,అబ్దుల్ అజీజ్,వేణు మాధవ్,పెండెం గంగాధర్,శేఖర్,యూత్ అధ్యక్షులుకత్రోజ్ గిరి,కూతురు శేఖర్,మహేష్,,తదితరులు పాల్గొన్నారు.

## నారావారిపల్లెకు చేరుకున్న భువనేశ్వరి

**చంద్రగిరి** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం నారావారిపల్లెకు చేరుకున్నారు. చంద్రబాబు కుటుంబం నాలుగు రోజులు పాటు గ్రామంలో సంక్రాంతి సంబరాలు జరుపుకోనుంది. చంద్రబాబుఆదివారం రానున్నారు. కులదైవం నాగాలమ్మకు, అత్తమామలులకు, గ్రామ దేవత దొడ్డిగంగమ్మ పూజలు నిర్వహిస్తారు

## మొయినాబాద్ యువతి మృతి ఘటన ఆత్మహత్య అని తేల్చిన పోలీసులే

**మొయినాబాద్** మొయినాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు రోజుల క్రితం బాకారం జాగీర్ రెవెన్యూ జరిగిన మహిళ మంటల్లో కాలిపోయిన ఘటన ఆత్మహత్యగా పోలీస్ ల దర్యాప్తులో తేలింది.నగరంలోని మల్లేపల్లి కి చెందిన ఒక మైనార్టీ యువతి (22) ఇక్కడికి వచ్చి తనంతట తానుగా పెట్రోల్ లేదా డీజిల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీస్ ల విచారణలో తేలింది, మృతురాలు చదువు పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నట్టు తెలుస్తుంది. గతంలో కూడా రెండు మూడుసార్లు ఆత్మహత్య కు ప్రయత్నించినట్లుగా ఇంట్లో గడవపడి ఒకటి రెండు రోజుల్లో తిరిగి వచ్చేది. అందుకే ఈ సారి కూడా అలాగే వస్తుంది అని భావించి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయలేదు అని కుటుంబ సభ్యులు పోలీస్ లకు తెలిపినట్టు సమాచారం .

## ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ సెంటర్

- స్కిల్ యూనివర్సిటీలనూ ఏర్పాటు చేయబోతున్నాం
- నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది
- రానున్న ఐదేళ్లలో మానవ వనరుల్లో తెలంగాణ నెంబన్ వన్ గా మారుతుంది
- 2 లక్షల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతున్నాం
- ప్రైవేటు రంగంలోనూ లక్షలాది ఉద్యోగాల కల్పనకు కృషి
- డ్రగ్స్ నివారణకు గట్టి చర్యలు... ప్రత్యేక విభాగం ఏర్పాటు
- జాబ్ మేళాను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్** యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడానికి ప్రతి జిల్లాలో స్కిల్ సెంటర్లు, స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకి కూడా చర్యలు చేపడుతున్నామని, ప్రైవేటు రంగంలోనూ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనకు చర్యలను ముమ్మరం చేస్తున్నామని వివరించారు.జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి డి శ్రీధర్ బాబు గారు వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సికింద్రాబాద్ లోని డైరెక్టర్ అండ్ కమిషనర్ యూత్ సర్వీసెస్ కార్యాలయం లో యువజన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళని మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ప్రిన్సిపల్ కార్యదర్శి సవ్యసాచి ఘోష్, సెట్విన్ ఎండీ వేణుగోపాల్ పాల్గొన్నారు. 5 వేల ఉద్యోగాల కల్పనకు నిర్వహించిన జాబ్ మేళాలో 80 కంపెనీలు పాల్గొనగా... 6500 మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ... స్వామి వివేకానంద ఆలోచనలు, వారి మార్గం యువతకి ఆదర్శమని తెలిపారు. యువ వయసులో మంచి విద్య , ఉద్యోగం అవసరమని అన్నారు. యువత సమస్యలను పరిష్కరించాలన్న భావతతో ఉద్యోగ కల్పన గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తోందని స్పషఖటం చేశారు.

గత పదేళ్లలో ఒక దశాదిశ లేకుండా రాష్ట్రం నడిచిందని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. యువత కూడా ఒక లక్ష్యం తో ముందుకు వెళ్లాలని, వివేకానంద స్ఫూర్తి తో లక్ష్య సాధన లో విజయం సాధించాలని ఆశిస్తున్నానన్నారు.గ్రామీణ ప్రాంతంలో యువత పెడదారిపట్టే దారులునున్నాయని, కాబట్టి మాదక ద్రవ్యాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేసి డ్రగ్స్ అనే మాటవినిపిం చొద్దు అని నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ దిశగా ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. గత ప్రభుత్వం ఉద్యోగ భర్తీ పట్ల నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. ప్రైవేట్ రంగంలోని మరిన్ని లక్షల మందికి ఉద్యోగ కల్పన లో ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. ప్రతి జిల్లా కేంద్రం లో స్కిల్ సెంటర్ , స్కిల్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేసే ప్రక్రియ ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమల స్థాపన, వాటికి కావాల్సిన నైపుణ్యాన్ని వెలికతీసేందుకు స్కిల్ యూనివర్సిటీస్ ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. రాబోయే ఐదేళ్లలో మానవ వనరుల రంగంలో తెలంగాణ ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉండబోతుందని తేల్చిచెప్పారు.

"మాది ప్రజల ప్రభుత్వం. భాష విషయంలో బాధ పడద్దు. స్కిల్ యూనివర్సిటీస్ ద్వారా మీకు అందులో ప్రావీణ్యం లభిస్తుంది. మీ ప్రతిభ బయటకు వస్తుంది .. మేము మీ కోసమే పని చేస్తున్నం. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత ను మోటివెట్ చేసి ముందుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాము. ప్రత్యేక నిధులు ఏర్పాటు తో వారికి కూడా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాము"అని యువతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో డిగ్రీ చదువుకన్న వారికి సైతం ఒక ప్రత్యేక కోర్సు అందుబాటులోకి తెబోతున్నమమని, ఆ రంగం లో కూడా యువతకి ఉపాధి తో పాటు రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

సానుకూల దృక్పథంతో యువత ముందుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్ లోనే కాకుండా జిల్లా కేంద్రాల్లో కూడా జాబ్ మేళ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.కాగా35 వేల మందికి ఇప్పటికే పలు జాబ్ మేళ ద్వారా ఉద్యోగాలు అందించినట్టు యూత్ సర్వీస్ విభాగం అధికారులు మంత్రికి తెలియజేశారు. మేళ లో ఉద్యోగం కోసం వచ్చిన యువతతో మంత్రి ప్రత్యేకంగా కలిసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాముడి ప్రాణప్రతిష్ఠ చేసేందుకే నన్ను పుట్టించాడేమో

పోస్ట్ పెట్టారు. అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో వాయిస్ మెసేజ్‌ని అప్‌లోడ్ చేశారు. ఇలాంటి గొప్ప ఉత్సవాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఇదో చారిత్రక ఘటన అంటూ ఆనందం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కోరారు. "అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మరో 11 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ వేడుకను నా చేతుల మీదుగా జరగాలనే ఆ దేవుడు నాకీ జన్మ ఇచ్చినట్టున్నాడు. దేశ ప్రజలందరికీ ప్రతినిధిగా నేనీ ప్రాణప్రతిష్ఠ చేస్తాను. ఇవాళ్టి నుంచి 11 రోజుల పాటు పలు కీలక కార్యక్రమాలు జరుగుతాయి. అసలు ఈ ఘట్టాన్ని తలుచుకుంటేనే నేను భావోద్వేగానికి లోనవుతున్నాను. నా జీవితంలో ఇలాంటి అనుభూతి కలగడం ఇదే తొలిసారి అని నరేంద్ర మోదీ అన్నారు. జీవితంలో ఇలాంటి క్షణాలు చాలా అరుదుగా వస్తాయని, ఇదంతా ఆ దైవ సంకల్పమే అని భావోద్వేగానికి లోనయ్యారు ప్రధాని మోదీ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న రామ భక్తులంతా ఉప్పొంగిపోయే సందర్భమని అన్నారు. ప్రతి చోటా రాముడే కనిపిస్తున్నాడని చెప్పారు. అయోధ్య ఆలయం ఎత్తు సుమారు 161 అడుగులు. మొత్తం 28000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు మందిరం డిజైన్‌ను రూపొందించి సొంపుర కుటుంబం వెల్లడించింది. ఈ కుటుంబీకులు ప్రపంచవ్యాప్తంగా దాదాపుగా 100 ఆలయాలను రూపొందించాట. సోమనాథ ఆలయం, చంద్రకాంత్ సోంపురా ఆలయాల ప్రధాన వాస్తు శిల్పి, అతడి ఇద్దరు కుమారులు ఆశిష్, నిఖిల్ సొంపురాకు సహాయకులుగా పనిచేశారు. ఈ మందిర నిర్మాణ పునాదుల్లో దేశంలోని 2587 ప్రాంతాల నుంచి పవిత్రమైన మట్టిని సేకరించి ఉపయోగించారట. ఝూన్సి, బిథూరి, యమునోత్రి, హల్దీఘటి, ఛత్తోరోర్ఘడ్, గోల్డెన్ టెంపుల్ ఇలా రకరకాల పవిత్ర ప్రాంతాల నుంచి సేకరించిన మట్టిని ఈ మందిర పునాదిలో ఉపయోగించారు. ఆలయ నిర్మాణంలో ఎక్కడా కాంక్రీటు కానీ, ఇనుము కానీ ఉపయోగించలేదు. రాళ్లు మాత్రమే వినియోగించి పూర్తి ఆలయ నిర్మాణం సాగింది. మరో వెయ్యి సంవత్సరాల పాటు ఈ ఆలయానికి మరమత్తులు అవసరం పడకపోవచ్చని నిపుణుల అంచనా. రామ మందిర వేడుక నేపథ్యంలో ఈ నెల 22న పలు రాష్ట్రాలు 'డ్రై డే'గా ప్రకటించాయి. ఆ రోజున అయోధ్యతో సహా రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలను మూసివేయాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. అలాగే, మాంసం దుకాణాలు సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ప్రత్యేక కార్యక్రమం నేపథ్యంలో ఆ రోజున రాష్ట్రంలో అన్ని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదే బాటలో ఛత్తీస్ గఢ్, అసోం సైతం ఆ రోజును 'డ్రై డే'గా పాటించనున్నారు.

## బలమైన నేతలకు నిరాదరణ

ఉన్నారు. ప్రకాశం జిల్లాలో అభ్యర్థుల ఖరారుపైన జగన్ సంచలన ప్రతిపాదనలు తెర మీదకు తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.

### మాగుంటకు సీట్ నిరాకరణ - బాలినేనికి నో గ్యారంటీ

ఎంపీ మాగుంటకు దాదాపు సీటు లేదనే పార్టీలో చర్చ జరుగుతోంది. ఒంగోలు ఎంపీ స్థానం నుంచి మూడు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. తిరిగి మాగుంటకు టికెట్ ఇవ్వాలని బాలినేని పట్టుబడుతున్నారు. తాజా సర్వేల్లో మాగుంటకు పరిస్థితులు అనుకూలంగా లేవని వైసీపీ పెద్దలు చెబుతున్నారు. అదే సమయంలో ఒంగోలు లోక్ సభతో పాటుగా అసెంబ్లీకి కొత్త పేర్లను పరిశీలిస్తున్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని రాజ్యసభకు పంపితే ఆయన కుమారుడు విక్రాంత్‌రెడ్డిని ఒంగోలు లోక్‌సభ స్థానం నుంచి పోటీచేయించాలన్న ఆలోచనలో జగన్ ఉన్నారు. ఒంగోలు నుంచి పోటీకి శిద్దా ససేమిరా అనడంతో ఆయన పార్టీలో ఉంటే గిద్దలూరు పంపించి ఒంగోలు నుంచి చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను రంగంలో దింపితే ఎలా ఉంటుందన్న పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. దర్శి నుంచి పోటీకి శివప్రసాద్‌రెడ్డికి లైన్‌క్లియర్ చేసినట్లు చెబుతున్నారు. కందుకూరు నుంచి మహీధరరెడ్డి స్థానంలో యాదవ సామాజికవర్గం వారికి అవకాశం ఇచ్చేందుకు కొత్త పేర్లు పరిశీలిస్తున్నారని చెబుతున్నారు. మాగుంటకు సీటు కోసం బాలినేని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలోనే విజయ సాయిరెడ్డితో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఒంగోలు దాటి ఇతర నియోజకవర్గాలకు తాను వెళ్లేది లేదని బాలినేని స్పష్టం చేసినట్లు చెబుతున్నారు.

### మాగుంట కోసం పట్టుబడుతున్న బాలినేని

ఒంగోలు ఎంపీ మాగుంటకు సీటు దాదాపు లేదనే సమాచారంతో ఆయన టీడీపీతో టచ్ లోకి వెళ్లారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన తన అనుచర వర్గంతో సమావేశం అయ్యారు. భవిష్యత్ కార్యాచరణ పైన వారి నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. బాలినేని సైతం విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లారు. ఆయన ప్రకాశం జిల్లాలో సీట్ల ఎంపిక విషయంలో కొంత ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. బాలినేనితో పాటుగా కలిసి వెళ్లి కొండేపి, సంతనూతలపాడులో సమావేశాలు నిర్వహించాలని సాయిరెడ్డికి సీఎం జగన్ సూచించారు. ఈ మేరకు బాలినేనికి సాయిరెడ్డి ఆహ్వానించినా..బాలినేని తిరస్కరించినట్లు తెలుస్తోంది. దీంతో, ఇప్పుడు బాలినేని రాజకీయంగా ఏం చేయబోతున్నారు..ప్రకాశం వైసీపీలో ఏం జరుగుతుందనే ఉత్కంఠ కొనసాగుతోంది. బాలినేని సీఎం జగన్ కు బంధువు అయినా ఈ పరిస్థితి రావడం వైసీపీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.

### సీనియర్ నేతలకు జంబ్లింగ్ చిక్కులు

సీనియర్ నేతలకు ఎప్పుడు ఎ టిక్కెట్ ఖరారవుతుందో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. నెల్లూరు నుంచి తాను పోటీ చేస్తానని వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. దీంతో ఆయన పేరునే ఖరారు చేసినట్టు తెలుస్తోంది. మచిలీపట్నం నుంచి టాలీవుడ్ దర్శకుడు వీవీ.వినాయక్‌ను పోటీకి దించేందుకు చర్చలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. కానీ వినాయక్ నుంచి సానుకూల సమాధానం లేకపోవటంతో తాజాగా పెనమలూరు ఎమ్మెల్యే కేపీ సారథిని రంగంలోకి దించేందుకు అధిష్టానం ఆఫర్ ఇచ్చింది. సారథి మాత్రం తిరస్కరించి టీడీపీలో చేరిపోవాలని నర్ణియించుకున్నారు. నంద్యాల ఎంపీ స్థానం నుంచి నటుడు అలీ, కాకినాడ నుంచి చలమలశెట్టి సునీల్ పేర్లు పరిశీలనలో ఉన్నట్టు భోగట్టా. గుంటూరు సీటును సినీ నటుడు ఆలీ ఆశిస్తున్నారు. విజయనగరం నుంచి చిన్న శీను,విశాఖ నుంచి బొత్స ఝాన్సీకి టిక్కెట్ ఖరారు చేశారు. విజయవాడ టికెట్‌ను బీసీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా కేశినేని నాని పార్టీలో చేరడంతో ఆయనకే ఖరారు చేశారు. గుంటూరు నుంచి లావు శ్రీ కృష్ణ దేవరాయలును రంగంలోకి దించాలని అధిష్టానం భావిస్తోంది. కానీ లావు కృష్ణదేవరాయలు మాత్రం తాను నరసరావు పేటను వదిలేది లేదని స్పష్టం చేశారు. దీంతో పేరను ఖరారు చేయలేదు. కర్నూల్ ఎంపీ బరిలో గుమ్మనూరి జయరామ్ కు అవకాశం కల్పించారు.

### కొంత మంది సీనియర్ల పేర్లపై ఇంకా రాని స్పష్టత

నరసాపురం నుంచి గోకరాజు రంగరాజు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రాజమండ్రి బరిలో అనుసూరి పద్మలత, బాపట్ల నుండి నందిగం సురేష్ పేరు కూడా వినిపిస్తోంది. కడప నుంచి అవినాష్ రెడ్డి, రాజంపేట నుంచి మిథున్ రెడ్డి పేర్లు దాదాపు కరారైనట్టే. అనంతపురం ఎంపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా శంకర నారాయణ, హిందూపురం ఇన్‌ఛార్జ్‌గా శాంత, అరకు ఇన్‌ఛార్జ్‌గా భాగ్యలక్ష్మిని ఇప్పటికే వైసీపీ అధిష్టానం అధికారికంగా ప్రకటించింది. వైసీపీలో ఏ ఒక్క నేతకూ టిక్కెట్ గ్యారంటీ లేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. ప్రస్తుతానికి వీరిని ఇంచార్జులుగా నియమించినా బీఫాంలు ఇచ్చేటప్పటికి ఏం జరుగుతుందోనన్న వాదన వినిపిస్తోంది.

## బీఆర్ఎస్ చేజారిపోతున్న ద్వితీయ శ్రేణి క్యాడం

ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీసులు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, నర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్నికోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుంటున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇల్లెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆరెస్‌లో చేరి చైర్ పర్సన్ అయిన ఆర్తిక అప్పటి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో విభేధాలతో బీఆరెస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుడు నిరంజన్‌రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా తన మద్దతుదారులతో కలిసి అవిశ్వాసం నోటీస్ ఇచ్చారు.

### వ్యూహాత్మకంగా కోర్టులను ఆశ్రయిస్తున్న కొంత మంది చైర్మన్లు

అవిశ్వాసం గండం గట్టేక్కేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాల్టీ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ ప్రక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శుక్రవారం జరుగాల్సివున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది. భువనగిరిలో ఈ నెల 23న అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది. ఇప్పటికే కొంతమంది చైర్మన్లు హైకోర్టు స్టేలతో అవిశ్వాస గండాలను తాత్కాలికంగా అధిగమించిన నేపథ్యంలో మిగతావారు కూడా స్టేల కోసం కోర్టులకు పరుగెత్తుతున్నారు.

### ఆపలేకపోతున్న బీఆర్ఎస్ ముఖ్య నేతలు

బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేకపోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేకపోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది.

## ధరణిపై సీఎం రేవంత్ ఫోకస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల అనేక ఇబ్బందులు, వివాదాలు తలెత్తుతున్నాయని మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్నికలు గెలిస్తే ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకువస్తామని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హస్తం పార్టీ హామీ ఇచ్చింది. ఈ క్రమంలోనే ధరణి పోర్టల్‌పై దృష్టి సారించిన రేవంత్ రెడ్డి సర్కార్ మొదట రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చాలని నిర్ణయించింది. ఇప్పటికే ధరణి పోర్టల్‌కు సంబంధించి 2.5 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.ప్రస్తుతం ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించిన తర్వాతే ది తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం%--%2020 ని సవరించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ అంశంలో ఏం చర్యలు తీసుకోవాలి అనేదానిపై నిపుణుల నుంచి వివరాలు సేకరించింది. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని టైటిల్ గ్యారంటీ ఇచ్చేలా సమగ్ర రెవెన్యూ చట్టంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఈ చట్ట సవరణ కంటే ముందు ఇప్పటికే ధరణిలో పెండింగ్లో ఉన్న 2.5 లక్షల అప్లికేషన్లను పరిష్కరించడంతో పాటు ఇప్పటికే ధరణిలో పలుమార్లు రిజెక్ట్ అయిన భూ సమస్యల అప్లికేషన్లను ఎలా పరిష్కరించాలనే దానిపైనే దృష్టి పెట్టింది. గ్రామం, మండలాల వారీగా ఎక్కడ ఏ రైతు ఏ సమస్యపై ధరణిలో ఫిర్యాదు చేసుకున్నారో తెలుసుకుని క్షేత్ర స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం చూపాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఏయే మాడ్యుల్స్లో దరఖాస్తులు రిజెక్ట్ అవుతున్నాయి ఏ రకమైన భూ సమస్యలకు ధరణిలో మార్పు చేసేందుకు ఇబ్బంది అవుతోంది మ్యుటేషన్, సక్సెషన్, భూ విస్తీర్ణంలో తక్కువ, ఎక్కువలు, మిస్సింగ్ సర్వే నంబర్లు, నిషేధిత భూముల జాబితాలో పట్టా భూములు ఏమున్నాయి అనే వాటిపై క్షేత్రస్థాయిలోకి వెళ్తే మరింత త్వరగా సమస్య పరిష్కారం అవుతుందని ప్రభుత్వం యోచిస్తోంది.ధరణి సమస్యలు, ధరణి పోర్టల్ రీ కన్స్ట్రక్షన్పై సీసీఎల్ఏ నవీన్ మిట్టల్ కన్వీనర్గా ఏర్పాటైన కమిటీ సచివాలయంలో గురువారం లో సమావేశమైంది. సీఎంఆర్వో పీడీ లచ్చిరెడ్డి, భూమి సునీల్, కోదండ రెడ్డి, మధుసూదన్, రేమండ్ పీటర్లతో కూడిన కమిటీ రైతుల సమస్యల పరిష్కారానికి ఏం చేయాలనే దానిపై చర్చించింది. ధరణి పోర్టల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తే ఎలా ఉంటుందనే దానిపై కమిటీ చర్చించింది. ఎంతకీ తెగని భూముల పంచాయితీ విషయంలో ఏం చేయాలన్నదానిపై కూడా త్వరలోనే కమిటీ పలు సూచనలు చేయనుంది. ఎలాంటి సమస్యలు కోర్టుకు వెళ్తున్నాయనే దానిపైనా కమిటీ సమావేశంలో చర్చించారు. అసలు ధరణి సాఫ్ట్వేర్ ఏంటి.. ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా నివేదిక తెప్పించుకొని ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. ధరణి వచ్చిన తర్వాత ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, అసైన్డ్ , భూదాన్, అటవీ, వక్ఫ్, దేవదాయ భూములపై కమిటీ దృష్టి సారించనుంది. అలా ఎన్ని భూములు పట్టాలుగా మారాయి ఎవరెవరికి ఏ ప్రకారం రిజిస్ట్రేషన్ చేశారనే దాన్ని కమిటీ పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. అదే సమయంలో పట్టా భూములుగా ఉండాల్సిన రైతుల భూములు ఏవి తప్పుగా నమోదయ్యాయి నిషేధిత జాబితాలో ఏమున్నాయో వాటిపైనా దృష్టి పెట్టనుంది. మరోవైపు రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం.. అమ్మడానికి వీల్లేని భూములను 22(ఏ) కింద నిషేధిత జాబితా(ప్రొహిబిషన్ ఆర్డర్ బుక్–పీవోబీ)లో పెట్టగా అందులో పెట్టిన భూములు చాలా చోట్ల మాయమయ్యాయని రూ.వేల కోట్ల విలువైన భూ కుంభకోణం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. ఇక కొత్తగా ఏర్పాటైన ధరణి కమిటీ ముందున్న ప్రధాన సమస్యల్లో నిషేధిత జాబితా భూములే కీలకంగా మారాయి. ధరణి రికార్డుల ప్రకారం నిషేధిత (22–ఏ) జాబితాలో చేరిన రైతుల పట్టా భూములను తిరిగి వారి పేరిట రికార్డు చేయడమే అతి పెద్ద సవాల్‌గా మారనుంది.ధరణిలోని భూములతో ముడిపడిన ఏ సమస్యనూ పరిష్కరించే అధికారం తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌కు లేకుండా తెలంగాణ భూమి హక్కులు పట్టాదారు పాస్‌పుస్తకం చట్టం–2020 ను గత ప్రభుత్వం తీసుకొచ్చింది. దీంతో ఏ సమస్య ఉన్నా కోర్టులకు వెళ్లాల్సి వస్తోంది. ఈ రకంగా ధరణికి సంబంధించి కోర్టుల్లో ఏకంగా 2 లక్షలకు పైగా కేసులు వేశారు. దీంతో కోర్టుకు వెళ్లకుండా నెలలు, ఏళ్ల తరబడి సమస్య పెరుగుతుండటంతో అప్పీల్కు అవకాశం ఇచ్చేలా మార్పులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## దారులన్నీ సొంతూరి వైపే

ఉత్సాహంగా పయనమవుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తో పాటు పలు కూడళ్లు వద్ద ట్రాఫిక్ నిలిచిపోతుంది. టోల్ గేట్స్ వద్ద హ్యాష్ ట్యాగ్ ఉన్నా నెమ్మదిగా వాహనాలు కదులుతున్నాయి. పంతంగి వద్ద టోల్ ప్లాజా దాటేందుకు దాదాపు 10 నుంచి 15 నిమిషాలకు పైనే పడుతోంది. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు జీఎమ్మార్ 30 మంది అదనపు సిబ్బందిని నియమించింది. వారు మండల పరిధిలోని దండు మైలారం, దండు మల్కాపురం, ఖైతాపురం, ధర్మోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి క్రాసింగ్స్ వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. అలాగే, కొర్లపహాడ్, మాడ్గులపల్లి వద్ద వాహనాల రద్దీ నెలకొనగా అదనపు టోల్ బూత్స్ ఏర్పాటు చేశారు. దీంతో ట్రాఫిక్ కొంత మేర తగ్గింది. మొత్తం 18 టోల్ బూత్స్ ఉండగా విజయవాడ మార్గంలోనే 10 బూత్స్ తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ నెమ్మదిగా వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. ప్రధాన టోల్ ప్లాజాల వద్ద రద్దీ నియంత్రణకు చర్యలు చేపట్టారు. రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అటు, ప్రధాన బస్టాండ్లలోనూ రద్దీ నెలకొంది. ప్లాట్ ఫామ్స్ కిటకిటలాడుతున్నాయి. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై వంటి ప్రాంతాల నుంచి స్వస్థలాలకు ప్రయాణికులు తరలివస్తున్నారు.

### వాహనదారులకు గమనిక

ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ప్రతి 20 కి.మీ ఓ క్రేన్, 30 కి.మీ అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రయాణికులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే 100 లేదా వాట్సాప్ నెంబర్ 8712662111ను సంప్రదించాలని భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి సూచించారు. వాహనదారులకు ఏ సమస్య ఉన్నా 1033ను సంప్రదించాలని పేర్కొన్నారు.

### సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

అటు, సంక్రాంతి రద్దీ దృష్ట్యా ఏపీఎస్ఆర్టీసీ, టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. తెలంగాణ నుంచి 4.484 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 15వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు, ఏపీఎస్ఆర్టీసీ సైతం హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి కోసం 6,725 బస్సులను నడపాలని నిర్ణయించింది. అందులో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి ముందు 1,600 బస్ సర్వీసులు, సంక్రాంతి తరువాత 1,500 బస్ సర్వీసులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించింది. వీటికి అదనంగా మరో 1000 బస్సులను నడపనుంది. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, అమలాపురం, కర్నూలు, అనంతపురం, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విశాఖపట్నాలకు అదనపు వెయ్యి బస్సు సర్వీసులు నడుపనున్నట్లు చెప్పారు. అలాగే బెంగళూరు, చెన్నైల నుంచి తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితోపాటు విజయవాడ నుంచి కర్నూలు, అనంతపురం, తిరుపతిలకు అదనపు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

## భూగోళానికి పొంచివున్న విపత్తు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)2023 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డులకెక్కింది. ఈ దెబ్బకు గత రికార్డులు మాయమయ్యాయి. మునుపటి రికార్డులతో పోలిస్తే 2023లో 1.48 డిగ్రీలు అత్యధికంగా నమోదై పారిస్ ఒప్పందంలో నిర్దేశించిన 1.5 డిగ్రీల థ్రెషోల్డ్‌కు చేరుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు ఈ రకంగా పెరగడంపై సర్వత్ర ఆందోళన కనిపిస్తోంది. భవిష్యత్తులో భూమి ఎదుర్కోబోతున్న విపత్తులకు ఇది నిదర్శనమని నిపుణులు చెబుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే పర్యావరణ వ్యవస్థలు, ఆర్థిక వ్యవస్థలకు ముప్పు వాటిల్లక తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

ఉష్ణోగ్రతల్లో 2016 రికార్డును 2023 బద్దలుగొట్టి హాటెస్ట్ క్యాలెండర్ ఇయర్‌గా నమోదైంది. గత ఏడాది ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 14.98 డిగ్రీలుగా నమోదైంది. ఇది 2016 కంటే 0.17 డిగ్రీలు అధికం. భూగోళం వేడెక్కుతోందనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం. మరోవైపు, అంటార్కిటిక్ సముద్రపు మంచు కూడా రోజురోజుకు కుచించుకుపోతోంది. గతేడాది అంటార్కిటిక్ సముద్రపు మంచు ఎనిమిది వేర్వేరు నెలల్లో రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరిలో ఇది రికార్డుస్థాయికి చేరుకుంది. ఇంకోవైపు, వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ స్థాయులు కూడా పెరిగి 421 పీపీఎంకు చేరుకున్నాయి. ఇది 14 మిలియన్ సంవత్సరాలకంటే అధికం.

## రేవంత్ మంత్రివర్గంలోకి కోదండరాం.?

హెూం శాఖతో పాటుగా విద్యా, సాంఘిక సంక్షేమం, మున్సిపల్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్ లో నిజామాబాద్, అదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు ప్రాతినిధ్యం దక్కలేదు. లోక్ సభ ఎన్నికలకు ముందే ఈ జిల్లాలకు ప్రాధాన్యత ఇస్తూ మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యేలా రేవంత్ ప్లాన్ చేస్తున్నారు.

### కోదండరాం కు ఛాన్స్

ఈ నెలాఖరులోనే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని పార్టీలో ప్రచారం సాగుతోంది. నామినేటెడ్ పోస్టులను కొన్నింటిని ప్రకటించేందుకు కసరత్తు తుది దశకు చేరినట్లు సమాచారం. ఇక మంత్రి వర్గ విస్తరణలో ప్రొఫెసర్ కోదండరాం కు అవకాశం ఇవ్వాలనేది రేవంత్ ఆలోచనగా తెలుస్తోంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల్లో ఒకటి కోదండరాం కు ఖరారు అయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం క్రియాశీలకంగా వ్యవహరించారు. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారు. దీంతో, కోదండరాం కు మంత్రిని చేసి విద్యాశాఖ అప్పగించటం ద్వారా ప్రొఫెసర గా ఆయన అనుభవం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

### త్వరలో విస్తరణ

కోదండరాంకు మంత్రి పదవి ఇవ్వటం ద్వారా బీఆర్ఎస్ పైన నైతికంగా పై చేయి సాధించవచ్చనేది రేవంత్ వ్యూహంగా కనిపిస్తోంది. ఇక, మిగిలిన అయిదు మంత్రి పదవుల్లో షబ్బీర్ అలీకి ఖాయమని చెబుతున్నారు. ఆదిలాబాద్ నుంచి గడ్డం బ్రదర్స్ మధ్యే పోటీ నడుస్తోంది. చెన్నూరులో గెలిచిన వివేక్, బెల్లంపల్లిలో గెలిచిన వినోద్ కేబినెట్ బెర్త్ కోసం సోనియాను కలిసారు. రేవంత్ తనకు అవకాశం ఇస్తారని వివేక్ నమ్మకం తో ఉన్నారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావ్ కూడా కేబినెట్ ప్రయత్నాల్లో ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్రెడ్డి రంగారెడ్డి పేరు పరిశీలనలో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరూ గెలవలేదు. అయినప్పటికీ మైనార్టీ కోటాలో ఫిరోజ్‌ఖాన్ పోటీలో ఉన్నా షబ్బీర్ అలీకి ఓకే అయితే ఫిరోజ్‌ఖాన్‌కి అవకాశాలు సన్నగిల్లుతాయి. అదే సమయంలో కీలకమైన హెూం శాఖ ఎవరికి అప్పగిస్తారనేది తేలాల్సి ఉంది.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి

## బస్సు డీ.. మహిళ మృతి



**తిరుమల** తిరుమల మొదటి ఘాట్ రోడ్ లోని 16వ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. ఘటనలో ఒక మహిళ మృతి చెందింది. మృతురాలు గుంటూరు జిల్లా మాచర్ల ఎర్రగడ వీధికి చెందిన దాసరి జ్యోతి మహి గా పోలీసులు గుర్తించారు. తిరుమల నుండి తిరుపతికి ద్విచక్ర వాహనంలో త్రిబుల్ రైడింగ్ వస్తుండగా 16 మలుపు వద్ద బస్సును ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన జ్యోతిని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించారు. మృతదేహాన్ని స్విమ్స్ ఆసుపత్రి నుండి రుయా మార్చురీకి తరలించారు.

## భార్యను హతమార్చిన భర్త

**విజయనగరం** విజయనగరం జిల్లా గుర్ల మండలం కొండ గండ్రెడు గ్రామంలో భార్యను భర్త మునకాల సత్యం(50) హత్య చేసాడు. తాగిన మైకంలో సత్యం భార్య మునకాల లక్ష్మి తలపై కర్రతో గట్టిగా కొట్టాడు. దాంతో మునకాల లక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. కుటుంబ కలహాలే కారణమని గ్రామస్థులు అంటున్నారు..

## గాయత్రి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పెద్దపల్లి** పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో విద్యార్థినులకు ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ రకాల ఆకృతులలో వేసిన రంగవల్లులు అందరినీ ఆకర్షించాయి. ముఖ్యంగా చిన్నారులు వేసిన ముగ్గులు, ఒక అమ్మాయి, బంధాలను గూర్చి తెలిపే సందేశాత్మక ముగ్గు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రకరకాల బొమ్మలతో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువుని పిల్లలు ఆసక్తిగా వీక్షించారు. అనంతరం బాలురకు గాలిపటాల పోటీ నిర్వహించగా, అందరూ ఆనందంతో కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు విద్యార్థులు హరిదాసు వేషధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు, టీచర్లు అందరూ చేరి ఆనందంతో నృత్యం చేశారు. గాయత్రి విద్యా నికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి కూడా వారితో పాటు నృత్యం చేస్తూ వారిని ఉత్సాహపరిచారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పిల్లలు వేసిన వివిధ ముగ్గులను, బొమ్మల కొలువుని ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి మాట్లాడుతూ సంక్రాంతి పండగ అనేది కష్టపడి పండించిన పంట ఇళ్లకి చేరే సమయం. ధాన్యలక్ష్మికి స్వాగతం చెప్పేందుకు ఇంటి ముందు అందమైన రంగవల్లులు దర్శనమిస్తాయి. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ళ వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టి పూలతో అలంకరించి పాటలు పాడతారని అన్నారు. ఈ పండగ అందరి జీవితాల్లో నూతన కాంతులు తేవాలని ఆకాంక్షిస్తూ అందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సరికొత్త సైబర్ క్రైమ్

**హైదరాబాద్ :** ప్రజల బలహీనతలను ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. గతంలో లాటరీ, లక్కీ డ్రా, గిఫ్ట్‌లు, క్రెడిట్ కార్డుల పేరుతో ప్రజలను దోచుకునేవారు. ఇప్పుడు తాజాగా కొత్త పంథా ఎన్నుకున్నారు. తెలంగాణ 'ప్రజాపాలన' దరఖాస్తుదారులే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్నారు. దరఖాస్తుదారుల బ్యాంక్ ఖాతాలోని డబ్బులు కాజేసేందుకు సైబర్ మోసగాళ్లు కొత్త ప్లాన్ వేశారు.దరఖాస్తు చేసుకున్న వారిలో సుమారు 90 శాతం మంది మహిళలు ఉండటంతో కాల్ చేసి నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోయిన ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలో ఇటీవల ఓ మహిళకు కాల్ చేసి ఆమె బ్యాంకు ఖాతా నుంచి రూ.10 వేలు నొక్కేశారు. ఈ ఘటన బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రజాపాలన'లో డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామానికి చెందిన లావణ్య దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3న ఆమెకు గుర్తు తెలియని మహిళ ఫోన్ చేశారు. ప్రజాపాలనలో చేసుకున్న దరఖాస్తు గురించి మాట్లాడారు. అప్లికేషన్ పరిశీలిస్తున్నామని, రేషన్‌కార్డులో తప్పులు ఉన్నాయని చెప్పారు. వాటిని సరిచేయాలని లేకపోతే పథకాలు రావాంటూ భయపెట్టారు. తప్పులను సరిదిద్దాలంటే ఫోన్‌కు వచ్చే ఓటీపీ చెప్పాలని సూచించింది. వారు చెప్పిన విషయాలు నిజమేనని నమ్మిన లావణ్య ఓటీపీ చెప్పింది. వెంటనే ఆమె ఎస్‌బీఐ ఖాతా నుంచి రూ.10 వేలు డ్రా చేసినట్టు మెస్సేజ్ వచ్చింది. మోసపోయానని గుర్తించి బాధిత మహిళ హుటాహుటిన బ్యాంకుకు వెళ్లింది. జరిగిన విషయాన్ని బ్యాంకు అధికారులకు చెప్పి ఖాతాలో ఉన్న మిగతా డబ్బును విత్ డ్రా చేసుకుంది. ఇదే తరహాలో నిజామాబాద్ నగరం గాయత్రినగర్‌కు చెందిన మరో మహిళకు అదే రోజు ఓ అపరిచితురాలు వెరిఫికేషన్ పేరుతో మూడుసార్లు కాల్ చేసింది. మొదటిసారి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలు చెప్పాలంటూ అడిగింది. సైబర్ నేరాలపై అవగాహన ఉన్న సదరు మహిళ కాల్ కట్ చేసింది. ఐదు నిమిషాల తర్వాత మరో సారి కాల్ వచ్చింది. దానిని ఆమె లిఫ్ట్ చేయలేదు. మూడోసారి కూడా ఫోన్ రావడంతో సదరు మహిళ గట్టిగా నిలదీసింది. ఎందుకు వివరాలు అడుగుతున్నారని ప్రశ్నించడంతో అటువైపు నుంచి కాల్ కట్ అయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో ఇటీవల పలువురికి ఈ తరహా ఫోన్లు వచ్చాయి. వారికి అనుమానం వచ్చి పోలీసులకి సమాచారం ఇచ్చారు. దీంతో ఆరా తీసిన పోలీసులకు నివ్వెరపోయే నిజం తెలిసింది. ఇది సైబర్ నేరగాళ్ల పనేనని గుర్తించారు. ప్రజా పాలన దరఖాస్తు దారులకు పోలీసులు పలు సూచనలు చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉందని, గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేసి ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. ఆరు గ్యారంటీలకు ఎంపికయ్యామని సంతోషంలో ఓటీపీ చెప్పి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసుకోవద్దని సూచించారు. ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇలాంటి కాల్స్ ఎవరికైనా వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# ఓటీటీలోకి వచ్చేసిన సర్కారు నౌకరి



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయమైన సినిమా 'సర్కారు నౌకరి' సినిమా జనవరి 1వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో పాజిటివ్ టాక్‌నే సొంతం చేసుకున్న ఈ సినిమా.. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిన చిత్రంగా ప్రశంసలు అందుకుంది. ఆకాష్ సరసన భావన హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించారు. అయితే ఈ సినిమా విడుదలైన 10 రోజులకే ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో జనవరి 12 నుండి ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. సంక్రాంతికి పెద్ద సినిమాలు రిలీజ్ కావడం, థియేటర్లు అన్ని పెద్ద సినిమాలకే బుక్కయిపోవడంతో.. మేకర్స్ ఈ సినిమాని ఓటీటీలోకి వదిలేశారు.

ఓటీటీలో కూడా ఈ సినిమా మంచి ఆదరణనే రాబట్టుకుంటున్నట్లుగా తెలుస్తోంది. 'సర్కారు నౌకరి' కథ విషయానికి వస్తే.. మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన గోపాల్ (ఆకాష్)కు గవర్నమెంట్ ఉద్యోగం వస్తుంది. తన చుట్టు పక్కల ఉండే గ్రామాల్లో నిరోధ్ వాడటం గురించి అవగాహన కల్పించి.. నిరోధ్‌లను ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చే జాబ్ అది. అయితే ఈ ఉద్యోగం తన భార్య సత్య (భావన)కి నచ్చదు. దీంతో తను కావాలో.. ఉద్యోగం కావాలో తేల్చుకోమని ఇల్లు వదిలి వెళ్ళిపోతుంది. వాళ్ల మధ్య గొడవకి కారణం, కండోమ్‌లు పంచుతున్న తన భర్తని ఆ ఊరి వాళ్లంతా హేళన చేయడం.. వాళ్లని అంటరానివాళ్లుగా చూస్తుండటంతో జాబ్ మానేయమని పోరు పెడుతుంటుంది. అయితే గోపాల్ మాత్రం జాబే కావాలనేంతగా తన భార్యను నిర్లక్ష్యం చేస్తాడు. అందుకు కారణం ఏమిటి? ఆకాశ్ గతం ఏమిటి? 90స్‌లో ఎయిడ్స్‌పై ప్రజల్లో ఎలాంటి అభిప్రాయం ఉండేది? చివరికి గోపాల్ తన 'సర్కారు నౌకరి'తో ఎలాంటి పోరాటం చేశాడు? తద్వారా ఏం సాధించాడనేదే సినిమా కథ.

# అభిమానులతో గుంటూరుకారం రుచి

## - సుదర్శన్ థియేటర్‌కు వచ్చిన మహేశ్




సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్ లో వచ్చిన లేటెస్ట్ మూవీ గుంటూరు కారం. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమా జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాలు మధ్య వచ్చిన ఈ సినిమాకు ఆడియన్స్ నుండి మిక్సుడ్ టాక్ వచ్చింది. సినిమాలో మహేష్ ఇప్పటివరకు కనిపించినంత మాస్ రోల్ లో కనిపించి ఆడియన్స్ కు ట్రీట్ ఇచ్చాడు. దాంతో.. థియేటర్స్ వద్ద రచ్చ చేస్తున్నారు మహేష్ బాబు ఫ్యాన్స్. ముఖ్యంగా మహేష్ బాబు ఫేవరెట్ థియేటర్ సుదర్శన్ లో ఆ సెలబ్రేషన్స్ నెక్స్ట్ లెవల్లో ఉంటాయి. ఆ హంగామాను చూడడానికి మహేష్ బాబు ఫ్యామిలీ పలుమార్లు అక్కడికి వచ్చి అభిమానులతో సినిమా చూసి ఎంజాయ్ చేస్తుంటారు. ఇందులో భాగంగానే.. శుక్రవారంరిలీజైన గుంటూరు కారం సినిమా చూసేందుకు మహేష్, నమ్రత, ఫ్యామిలీతో కలిసి సుదర్శన్ థియేటర్ కి వచ్చారు. అభిమానులతో కలిసి సినిమా చూస్తూ ఫుల్ ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారాయి.

# అమ్మ సెంటిమెంట్‌తో త్రివిక్రమ్ టచ్

## గుంటూరు కారంలో ఇరగదీసిన మహేశ్ బాబు




సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ కోసం ఎదురు చూస్తున్న మహేష్ అభిమానులకు 14 ఏళ్ల తరువాత 'గుంటూరు కారం' సినిమా రూపంలో అవకాశం వచ్చింది. వాళ్ళిద్దరి కలయికలో వచ్చిన మూడో సినిమా ఇది, ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలు. ప్రకాష్ రాజ్, మురళి శర్మ, రావు రమేష్, రాహుల్ రవీంద్రన్ ఇతర తారాగణం. సంక్రాంతి పండగ సందర్భంగా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ పండగకి విడుదలైన చిత్రాల్లో అత్యధిక బడ్జెట్ పెట్టిన సినిమా ఇదే. సినిమాపై ముందునుంచే భారీ అంచనాలు ఉండడంతో థియేటర్ల వద్ద అభిమానుల సందడి కనిపించింది.వెంకటస్వామి (ప్రకాష్ రాజ్) ఒక రాజకీయనాకుడు, అతని కుమార్తె వసుంధర (రమ్యకృష్ణ) కూడా రాజకీయాల్లోకి వచ్చి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుంది. వసుంధరకి మొదట సత్యం (జయరాం) తో వివాహం అవుతుంది వాళ్ళకి పుట్టిన కుమారుడు రమణ (మహేష్ బాబు). కానీ వూర్లో గొడవలు రావటం అందులో ఆమె భర్త ఉండటంతో, భర్తని, కొడుకుని గుంటూరులో వదిలేసి హైదరాబాదులో వున్న తన తండ్రి దగ్గరికి వచ్చేస్తుంది వసుంధర. అక్కడే రెండో సారి నారాయణని (రావు రమేష్) పెళ్లిచేసుకుంటుంది. వాళ్ళకి రాజగోపాల్ (రాహుల్ రవీంద్రన్) అని కుమారుడు ఉంటాడు. వెంకటస్వామి తన నిజమైన వారసుడు రాజగోపాల్ అని చెప్పుకుంటూ అతన్ని కూడా ఎన్నికల్లో పోటీ చేయించడానికి సమాయత్తం అవుతూ ఉంటాడు. అయితే మొదటి వారసుడు రమణని హైదరాబాదు పిలిపించుకొని తనకి ఆస్తి అవసరం లేదు అని, వసుంధరకి తనకి సంబధం లేదని దస్తావేజు కాయితాల మీద సంతకం పెట్టమని చెపుతూ ఉంటాడు. వెంకటస్వామి వకీలు పాణి (మురళి శర్మ) రమణతో ఎలా అయినా సంతకం పెట్టిస్తాను అని చెప్పి తన కూతురు అమ్ములు (శ్రీలీల)ని గుంటూరు పంపిస్తాడు. అమ్ములు, బాలు (వెన్నెల కిషోర్) తో గుంటూరు వెళుతుంది, కానీ ఆమె రమణతో ప్రేమలో పడుతుంది. ఇంతకీ రమణ సంతకం పెట్టాడా? రమణకి, తల్లి వసుంధర అంటే ఎందుకు కోపం? వెంకటస్వామి తన రాజకీయ భవిష్యత్తు కోసం ఎటువంటి రాజకీయ ఎత్తులు వేసాడు? చివరికి ఏమైంది అనే విషయాల కలబోతే'గుంటూరు కారం' సినిమా. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి మాటల మాంత్రికుడు అని పేరుంది. అందుకని అయన సినిమాలలో చిన్న చిన్న సరదా మాటలు రాస్తూ ప్రేక్షకులని కట్టి పడేస్తూ వుంటారు. అలాగే అతని మాటల్లో, చిన్న వెటకారం, చిలిపితనం, ప్రాస ఇవన్నీ ఉంటాయి, అందుకే అతని మాటలని ప్రేక్షకులు బాగా ఆనందిస్తూ వుంటారు. ఈ 'గుంటూరు కారం' సినిమాలో త్రివిక్రమ్ శ్రీనివాస్, కేవలం మహేష్ బాబుని అతని అభిమానులకు ఎలా కావాలో అలా చూపించాలని అనుకున్నాడు. అందుకే మహేష్ ని దృష్టిలో పెట్టుకొని మాటలు రాసాడు. తల్లి సెంటిమెంట్ నేపథ్యంగా ఎంచుకొని మహేష్ ని ఒక మాస్ అవతారంలో చూపించారు. సరదాగా సాగుతూ, మధ్యలో మహేష్ బాబు తో డాన్సులు, పోరాట సన్నివేశాలు చేయిస్తూ మొదటి సగం పూర్తి చేయిస్తాడు. ఇక రెండో సగంలో కథ గురించి ఒక్కొక్కటీ విప్పుకుంటూ వెళతాడు. జయరాం, మహేష్ బాబు తండ్రీ కొడుకులు, ఎందుకు గుంటూరులో వున్నారు, మహేష్ బాబు, తల్లి రమ్యకృష్ణను కలుద్దాం అని వస్తే ఆమె ఎప్పుడూ అతన్ని కలవదు. ఒకరంటే ఒకరికి పడనట్టు వున్నా, వాళ్ళిద్దరి మధ్య వుండే ఆ తల్లి కొడుకుల అనుబంధాన్ని, వాళ్ళ మధ్య వచ్చే భావోద్వేగ సన్నివేశాలని బాగా చూపించగలిగాడు త్రివిక్రమ్. రమ్యకృష్ణ మీద దాడులు జరుగుతాయి, అందరూ అది వేరేవాళ్లు చేయించారు అని అనుకుంటారు, చివరికి అది ఎవరు చేయించారు అనేది తెలిసాక అందరికీ ఒక షాక్ లా ఉంటుంది. ఈ సినిమాలో మహేష్ లో ఒక కొత్త అవతారం చూస్తారు. అతని డాన్సులు, డైలాగ్ డెలివరీ, గుంటూరు యాస, శ్రీలీలని టీజ్ చేసే విధానం, ఇలా అన్నీ కొత్తగా ఉంటాయి. అభిమానులను దృష్టిలో పెట్టుకొని చేసినవి ఇవన్నీ. స్క్రీన్ మీద పాటలన్నీ బాగుంటాయి. మహేష్ బాబు సినిమాలో ఈమధ్యకాలంలో మొదటిసారి బాగా డాన్సులు బాగా చేసాడు. సినిమా అంతా మహేష్ తన భుజాలమీద వేసుకున్నాడు. కామెడీ, భావోద్వేగాలు, డాన్సులు, పోరాట సన్నివేశాలు, ఒకటేంటి అన్నీ చాలా బాగా చేసి అంతా తానే అయ్యి సినిమాలో కనిపిస్తాడు.

శ్రీలీల డాన్సులు అదరగొట్టింది. మీనాక్షి చౌదరి అతిధి పాత్రలో ఉన్నట్టు కనిపిస్తుంది. ప్రకాష్ రాజ్ కి చాలా కాలం తరువాత మళ్ళీ ఒక మంచి పాత్ర వచ్చింది, అతనికి ఇలాంటివి కొట్టిన పిండి, అందుకని చేసుకుపోయాడు. రమ్య కృష్ణ మహేష్ బాబు తల్లిగా చాలా బాగా చేసింది. వెన్నెల కిశోర్ ఈ సినిమాలో చాలా సేపు కనపడతాడు, అలాగే నవ్విస్తాడు కూడా. రావు రమేష్ అక్కడక్కడా కనపడినా, క్లైమాక్స్ లో మాత్రం ఒక్కసారిగా మెరుస్తాడు. బ్రహ్మాజీ పోలీసు ఇనస్పెక్టర్ గా బాగా చేశారు. ఈశ్వరి రావుకి ఈ సినిమాలో మంచి పాత్ర లభించింది, ఆమె హుందాగా నటించి మెప్పించింది. అజయ్, అజయ్ ఘోష్, రాహుల్ రవీంద్రన్ ఇంకా మిగతా అందరూ తమ పాత్రల పరిధి మేరకు నటించారు.

# సూపర్‌మేన్‌ను తలపించేలా..హనుమాను !




అంజనాద్రి అనే వూరిలో హనుమంతు (తేజ సజ్జ) అతని అక్క అంజమ్మ (వరలక్ష్మి శరత్ కుమార్) వుంటారు. హనుమంతు ఆ వూర్లో అల్లరి చిల్లరిగా తిరుగుతూ చిన్నచిన్న దొంగతనాలు కూడా చేస్తూ ఉంటాడు. ఆ వూరికి హనుమంతు చిన్నప్పటి స్నేహితురాలు మీనాక్షి (అమృత అయ్యర్) డాక్టర్ గా చదువు పూర్తి చేసుకొని వస్తుంది. అదే వూరిలో వున్న ఒక బలమైన వస్తాదు ఆ వూరిలో దోపిడీ దొంగతనాలు చేయించి ప్రజలను భయభ్రాంతులను చేస్తూ ఉంటాడు. ఒకసారి మీనాక్షి వెళుతున్న బస్సు మీదకి దోపిడీ దొంగలు వస్తే, అందరూ బస్సు దిగి ప్రాణాలు కాపాడుకోవటానికి అడివిలోకి పారిపోతారు. ఆ సమయంలో హనుమంతు వచ్చి మీనాక్షిని కాపాడతాడు, అదే సమయంలో దొంగలు హనుమంతుని పొడిచి అక్కడ నదిలో పడేస్తారు. హనుమంతు నీటి అడుగుకి కొట్టుకుపోతున్నప్పుడు అతనికి ఒక మణి దొరుకుతుంది, తరువాత దెబ్బలతో నది ఒడ్డుకు కొట్టుకొచ్చిన అతన్ని ఆ ఊరి ప్రజలు ఇంటికి చేరుస్తారు, కట్లు కడతారు, కానీ అతను కోలుకోవటం కష్టం అంటారు. మణి ప్రభావంతో హనుమంతుకి దెబ్బలు మాయం అయిపోతాయి, ఒక్కసారిగా సూపర్ మాన్ లా తయారవుతాడు. అదే సమయంలో మైకేల్ (వినయ్ రాయ్) అనే అతను అతని అసిస్టెంట్ (వెన్నెల కిషోర్) తో ఆ మణి గురించి తెలిసి అది కాజేయాలని, ఆ వూరికి వస్తారు. ఇంతకీ మైకేల్ ఎవరు? అతను ఎందుకు ఈ మణిని చేజిక్కుంచుకోవాలని అనుకున్నాడు? ఆ మణి నేపథ్యం ఏంటి? సూపర్ మేన్ గా మారిన హనుమంతు ఆ వూరికి ఏమి చేసాడు? అంజమ్మ పాత్ర ఏంటి? ఇవన్నీ 'హనుమాన్' సినిమాలో రంగరించారు. హాలీవుడ్ లో 'సూపర్ మేన్', 'స్పైడర్ మేన్', 'బాట్ మేన్' ఇంకా చాలా సూపర్ మాన్ కథలతో సినిమాలు వచ్చాయి. ప్రశాంత్ వర్మ భారతీయ పురాణం అయిన రామాయణంలోని హనుమాన్ పాత్రని తీసుకొని ఒక కథను తయారు చేసి ఈ 'హనుమాన్' సినిమా నిర్మించాడు. ఈ సినిమా మొదలవడం కూడా హనుమంతుడు పుట్టడం, సూర్యుడుని పండు అనుకొని తినటానికి వెళ్లడం, ఇంద్రుడు వజ్రాయుధం పెట్టి కొట్టడం అది హనుమంతునికి తగలడం వరకు బాగానే వుంది. ఇక్కడే ప్రశాంత్ వర్మ ఒక చిన్న కథని పెట్టాడు. వజ్రాయుధం హనుమంతునికి తగిలినప్పుడు అతని రక్తపు బిందువు ఒకటి అంజనాద్రి ఊరి దగ్గరలో వున్న నదిలో పడిపోయి నిక్షిప్తం అవుతుంది. ఇదంతా ఆసక్తికరంగా గ్రాఫిక్స్ ద్వారానే చెప్పేసాడు ప్రశాంత్ వర్మ. అంజనాద్రి అనే వూరిలో వుండే పరిస్థితులు, హనుమంతు, అతని అక్క, ఆ ఊరి ప్రజలు ఇలా ఆ ఊరి గురించి కొంచెంసేపు సాగదీసినట్టుగానే చెప్పినా ప్రశాంత్ వర్మ వెంటనే కథలోకి వచ్చేస్తాడు. ఆ ఊర్లో వుండే దోపిడీ దొంగలను అడ్డుకోవటానికి హనుమంతు ఎటువంటి బలం లేకపోయినా ధైర్యంగా ముందుకు రావటం, తరువాత అతనికి సూపర్ పవర్స్ రావటం ఇవన్నీ చాలా ఆసక్తికరంగా చూపించాడు. మొదటి సగం అంతా కూడా చాలా బాగుంటుంది. అయితే రెండో సగం వచ్చేసరికి కొంత సాగదీత సన్నివేశాలు ఉంటాయి. విలన్ అయిన మైకేల్ అంజనాద్రి వూరికి వస్తాడు, హనుమంతు ఎలా సూపర్ మేన్ అయ్యాడు అన్న రహస్యం తెలుసుకొని, దాన్ని ఎలా చేజిక్కుంచుకోవాలనే విషయాలు సరిగ్గా చూపించలేకపోయారు. సంగీత నేపథ్యంతో మొదటసారి పర్వతంలా వున్న హనుమంతుని చూపించినప్పుడు ఆ సన్నివేశం హైలైట్ అనే చెప్పాలి. అలాగే పోరాట సన్నివేశాలు బాగా కోరియోగ్రఫీ చేసి ఆసక్తికరంగా తీశారు. ఈ సినిమాకి నేపథ్య సంగీతం ఒక ప్రముఖ పాత్ర పోషించిందని చెప్పాలి. ఎందుకంటే కొన్ని సన్నివేశాలు నేపథ్య సంగీతంతో చాలా ఎలివేట్ చేసి చూపించాడు దర్శకుడు. ఇక భావోద్వేగ సన్నివేశాల్లో అక్క, తమ్ముడు సెంటిమెంట్, లీడ్ పెయిర్ మధ్య వచ్చే కొన్ని సన్నివేశాలు బాగున్నాయి. హనుమంతుని మీద శ్లోకాలతో ఇంకో లెవెల్ కి తీసుకెళ్లాడు. రెండో సగంలో కొంచెం సాగదీత కనిపించినా, తనకున్న పరిధిలో బాగా తీసాడు అనే చెప్పాలి. హాలీవుడ్ సూపర్ మేన్ లతో పోలిస్తే ఇది మన పురాణం నుండి తీసుకున్న మన సూపర్ మేన్ కథ.

## ప్రపంచవ్యాప్తంగా విడుదలైన కెప్టెన్ మిల్లర్




కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలతో అభిమానులకు ఊపిరాడకుండా చేసేందుకు రెడీ అవుతున్నాడు. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కెప్టెన్ మిల్లర్.అరుణ్ మథేశ్వరన్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ ప్రపంచవాప్తంగా 1600కుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. కాగా కెప్టెన్ మిల్లర్ తెలుగు విడుదల తేదీపై ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. తాజాగా ఈ చిత్రం తెలుగులో ఎప్పుడు విడుదలవుతుందని తెలియజేస్తూ కొత్త డేట్‌ను ప్రకటించారు. కెప్టెన్ మిల్లర్ తెలుగు రాష్ట్రాల్లో జనవరి 25న విడుదల కానున్నట్టు వెల్లడించారు. ఈ చిత్రాన్ని తెలుగులో సురేశ్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాయి.

ధనుష్, శివరాజ్‌కుమార్, ప్రియాంక మోహన్ తమ యాక్టింగ్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారని ఇప్పటివరకు వచ్చిన టాక్ చెబుతోంది. విప్లవయోధుడు కెప్టెన్ మిల్లర్ స్ఫూర్తితో వస్తోన్న ఈ మూవీలో కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ , టాలీవుడ్ యాక్టర్ సందీప్ కిషన్, నివేదితా సతీశ్, అమెరికన్ యాక్టర్, ఆర్‌ఆర్‌ఆర్ ఫేం ఎడ్వర్డ్ సొన్నెన్‌బ్లిక్ ఇతర ప్రధాన పాత్రలు పోషించారు.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు.

# కల్కి విడుదల తేదీ ఖరారు

## మే9న విడుదలకు మూవీ మేకర్స్ ఖరారు




ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్ వచ్చేసింది. చాలా కాలంగా వాళ్లు ఎదురుచూస్తున్న కల్కి 2898 సినిమా విడుదలపై స్పష్టత వచ్చేసింది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. గత వారం రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నట్టుగానే.. కల్కి సినిమా రిలీజ్ విషయంలో మెగాస్టార్ సెంటిమెంట్ ను వాడేశారు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై వచ్చి సూపర్ హిట్ అయినా జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమా రిలీజైన మే 9న కల్కి ని కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో ప్రభాస్ లుక్ నెక్స్ట్ లెవల్లో ఉంది. ఆ లుక్ కల్కి సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ రిలీజ్ డేట్ ప్రమోషన్స్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించింది చిత్ర యూనిట్. ఇక సంక్రాంతి పండుగా సందర్భంగా కల్కి టీజర్‌ను కూడా విడుదల చేసి ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై కూడా అధికారిక ప్రకటన రానుంది. ఇక కల్కి 2898 సినిమా విషయనికి వస్తే.. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతి బ్యానర్‌లో భారీ బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొనె, దిశా పటాని నటిస్తుండగా.. లోకనాయకుడు కమల్ హాసన్ విలన్ రోల్ లో కనిపించనున్నారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. హాలీవుడ్ రేంజ్ లోల్ తెరకెక్కుతున్న ఈ సినిమా... ఎన్ని రికార్డ్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# ప్రభుత్వ భూముల కబ్జాలో పూర్తిగా సహకరిస్తున్న ఎమ్మార్వో, ఆర్ఐలు

- గత 10 సంవత్సరాలలో ప్రభుత్వ భూముల కబ్జాలు ఎమ్మార్వోల ఆర్ఐల కనుసైగల్లోనే
- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ భూములను మింగేసిన ఎమ్మార్వోలు
- బాచుపల్లి ఎమ్మార్వో, ఆర్ఐలను బదిలీ చేయాలి
- భూకుంభకోణంలో నెంబర్‌వన్‌గా నిజాంపేట్
- లంచాలు అందుకుంటూ కబ్జాలకు రక్షణగా నిలుస్తున్న ఎమ్మార్వో, ఆర్ఐలు.?
- రెవిన్యూఅధికారుల అండతో రెచ్చిపోతున్న భూకబ్జాదారులు
- కలెక్టర్ల దృష్టికి పోయిన కనిపించని చర్యలు నిద్రవస్థాలో కలెక్టర్లు
- అవినీతి అధికారులను వెంటనే బదిలీ చేయాలంటూ బీజేపీ డిమాండ్





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి మండల పరిధిలో భూకబ్జాదారులకు, అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తూ గుట్టుచప్పుడు కాకుండా ముడుపులు అందుకుంటూ తమ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల రెవెన్యూ అధికారిని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లను జిల్లా ఉన్నతాధికారులు వెంటనే బదిలీ చేయాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం ఎన్ఎంసీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో నాయకులతో, కార్యకర్తలతో కలిసి ఎన్ఎంసీ పరిధిలో ప్రభుత్వ భూముల కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. నిజాంపేట్ పరిధి బాచుపల్లి మండలంలో సర్వే నెంబర్ 334, 346, 96, 134, 191, 233/13, 15, 454 నందు ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై బిజెపి పలు మార్లు ఫిర్యాదు చేయగా ఎమ్మార్వో, ఆర్ఐలు తూతూమంత్రంగా కూల్చివేతలు చేశారని, అనంతరం మళ్లీ కబ్జాదారులు యధావిధిగా తమ పనులను కానిచ్చేస్తున్నా ఎమ్మార్వో పూల్‌సింగ్, ఆర్ఐ శ్రీపాల్‌లు ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆకుల సతీష్ ప్రశ్నించారు. మొత్తంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జాల కుంభకోణంలో నిజాంపేట్ నెంబర్‌వన్‌గా నిలిచిందని అన్నారు. గడిచిన ఎన్నికల సమయం నుండి కూల్చివేసిన ప్రభుత్వ భూముల్లో కబ్జాదారులు మళ్లీ ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేసుకోవడం పట్ల భూకబ్జాదారులతో అధికారులు ఒప్పందం చేసుకుని లక్షల్లో ముడుపులు ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో తీసుకుని ప్రభుత్వ స్థలాల్లో మళ్ళీ అక్రమ నిర్మాణాలకి ప్రత్యక్షంగా సహకరిస్తున్నారని సతీష్‌తో పాటు బీజేపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా ఎర్రకుంట చెరువు (మ్యాప్స్ కన్‌స్ట్రక్షన్), పెద్ద చెరువు (ఆకృతి కన్‌స్ట్రక్షన్) నందు ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా వారితో ఒప్పందాలు చేసుకుని ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న ఇద్దరు రెవెన్యూ అధికారులను తక్షణమే బదిలి చేయాలని జిల్లా అధికారులను బీజేపీ నాయకులు వార్తా పత్రికల ద్వారా డిమాండ్ చేశారు. ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాలను పాటించకుండా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చెప్పిన విధంగా స్వామి భక్తితో నడుచుకుంటున్న ఈ అవినీతి అధికారులను తక్షణమే బదిలీ చేయాలని, అనంతరం పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బీజేపీ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, సోషల్ మీడియా కో-కన్వీనర్ విజయ్, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, 31వ డివిజన్ అధ్యక్షులు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్

బాచుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల్లో ఎవరైనా కబ్జాలకు పాల్పడి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని బాచుపల్లి ఎమ్మార్వో పూల్‌సింగ్ హెచ్చరించారు.

ఇప్పటి వరకు తమకు అందిన ఫిర్యాదుల మేరకు కూల్చివేతలు చేపట్టామని, సిబ్బంది కొరత కారణంగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టలేకపోయామని, తమకు స్పెషల్ టాస్క్ ఫోర్స్ సహకారం కావాలని, త్వరలోనే ఉన్నతాధికారులతో మాట్లాడి కబ్జాలపై, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో పూల్‌సింగ్ తెలిపారు.

# ఢిల్లీ టు దావోస్ వయా మణిపూర్

### - పది రోజులు సీఎం రేవంత్ బిజీ టూర్స్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పది రోజుల పాటు తెలంగాణ బయట ఉండనున్నారు. ఢిల్లీ వెళ్లిన ఆయన పార్టీ సమావేశంలో పాల్గొనడంతో పాటు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులతో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఆ తర్వాత ఆదివారం ఉదయం మణిపూర్ వెళ్ళి రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచే నేరుగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమ్మిట్‌కు హాజరవుతారు. నాలుగైదు రోజుల పాటు అక్కడే ఉండి మరో మూడు రోజులు లండన్‌లో పర్యటిస్తారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమారమంగళం బిర్లా, గౌతమ్ అదాని వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది దావోస్ సదస్సుకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు ఆయన దావోస్‌లో పర్యటిస్తారు.తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుతో పాటు లండన్ పర్యనటలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్ వెంట మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంఓ సెక్రటరీలు, ఓఎస్డీ తతదితరులు దావోస్ వెళ్తున్నారు. పది రోజుల తర్వాత తిరిగి ఈ నెల 23న సీఎం రేవంత్ నేతృత్వంలోని టీమ్ హైదరాబాద్‌కు తిరిగి వస్తుంది. ముఖ్యమంత్రిగా పాలన చేపట్టి నెల రోజులు దాటింది. తీరిక లేని షెడ్యూల్ తో బీజీగా ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడుల సాధన విషయంలో నిర్లక్ష్యం చూపించకూడదని అనుకున్నారు. దావోస్ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో ప్రతీ సారి తెలంగాణ ప్రతినిధి బృందం పాల్గొంటూ ఉంటుంది. ఈ సారి మిస్ కాకూడదన్న ఉద్దేశంతో వెళ్లాలనుకుంటున్నారు. కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ.. ఆయన పది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

# కారు పోయింది సర్వీసుకే.. షెడ్డుకు కాదు

### - బీజేపీతో పొత్తుపై కేటీఆర్ క్లారిటీ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమను ఓడించి తెలంగాణ ప్రజలు తప్పుచేసినట్లు కొందరు నేతలు వ్యాఖ్యానించడం సరికాదన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్‌లో జరిగిన భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. గత రెండు ఎన్నికల్లోనూ తెలంగాణ ప్రజలే మనకు పట్టం కట్టారని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పూర్తిగా వ్యతిరేకించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన కొంతమంది పెద్ద మనుషులు కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కాలేదని ప్రశ్నిస్తున్నారని కేటీఆర్ చెప్పారు. ఖచ్చితంగా గెలుస్తామనుకున్న జిల్లాల్లో విభిన్న ఫలితాలు రావడం నిరాశపరిచిందని.. కేవలం వందలు, వేలల్లో ఓటమి పాలైన స్థానాల్లో పార్టీ గెలిచి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేదని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పార్టీ ఓటమికి తొమ్మిది కారణాలు ప్రధానంగా సన్నాహక సమావేశాల్లో వస్తున్నాయన్నారు.అధికారంలో ఉన్నప్పుడు పార్టీని పట్టించుకోలేదని ఇందుకు తనదే పూర్తి బాధ్యత అని కేటీఆర్ అంగీకరించారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే కేంద్రంగా పార్టీని నడపడం సరికాదన్నారు. పదేళ్లలో పార్టీ కార్యకర్తల ఆర్థిక పరిస్థితిని పట్టించుకోలేదని పలువురు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఇక నుంచి పార్టీ చుట్టే ఎమ్మెల్యేలు తిరగాల్సి ఉంటుందన్నారు. దళితబంధు కొందరికే రావడంతో మిగతా వారు వ్యతిరేకమయ్యారని, ఇతర కులాల్లో కూడా వ్యతిరేకత వచ్చిందని వివరించారు. రైతుబంధు తీసుకున్న సామాన్య రైతు కూడా ఎక్కువ ఎకరాలున్న భూస్వామికి వస్తే ఒప్పుకోలేదన్నారు. వీటితో పాటు ఇంకా కొన్ని కారణాలున్నాయన్నారు. పథకాల ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను సరిగ్గా అంచనా వేయలేకపోయామన్నారు. రోజువారీ అభిప్రాయాలను పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు నివేదిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ తయారు చేసిన జగదీశ్రెడ్డి, తదితర తమలాంటి కార్యకర్తలే అసెంబ్లీలో దీటుగా తిప్పికొడితే త్వరలో స్వయంగా కేసీఆర్ అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేరని కేటీఆర్ చెప్పుకొచ్చారు.రైతుబంధు లేక, కరెంటు కోతలతో ఇప్పటికే గ్రామాల్లో ప్రజలు అసహనంతో ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సరైన సంఖ్యలో బస్సులు లేక మహిళలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు, ఉచిత బస్సు పథకంతో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పుకొచ్చారు. తక్షణమే ఇరువర్గాల సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు గతంలో లేదని భవిష్యత్‌లోనూ ఉండబోదని కేటీఆర్ స్పష్టం చేశారు. పదేళ్ల పాటు విరామం ఎరుగక పనిచేసిన కారు మరింత స్పీడుగా పనిచేసేందుకు సర్వీసింగ్‌కు పోయిందే తప్ప షెడ్డులోకి పోలేదని కేటీఆర్ చమత్కరించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో జయకేతనం ఎగరేయడం ద్వారా ఆ తర్వాత వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు నేతలు తమ సత్తా చాటాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజలకు చేసిన మోసపూరిత వాగ్దానాలపై తెలియజేయాలన్నారు.

# ఐ అండ్ పీఆర్‌లో 1000 కోట్లు కొల్లగొట్టిన యాడ్స్ రాజా

### - యాడ్ కమిషన్ '60%' దోచుకున్న ఘనుడు

- యాడ్స్ ఏజెన్సీల రూపంలో భారీ మోసం, వందల కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లు
- చిన్న పత్రికలో చిన్న చానల్స్ పేరుతో కేటుగాడి మాయ
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రకటనల పేరుతో ప్రజల సొమ్ము అడ్డగోలుగా దోపిడి





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సమాచార, పౌర సంబంధాల శాఖ ఒక ప్రభుత్వానికి సంబంధించి అత్యంత కీలకమైనది ఈ శాఖ. ప్రభుత్వ పథకాల నుంచి మొదలుపెడితే, అమలు తీరు, పత్రికలకు ప్రకటనలు చానల్స్ కు ప్రకటనలు ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి సమాచారం ఈ శాఖ దగ్గరే ఉంటుంది. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ శాఖలో కొంతమంది తిష్ట వేసుకుని కూర్చున్నారు. పైగా ఆ శాఖను తమ దోపిడీకి రాజమార్గంగా మలచుకున్నారు. గత ప్రభుత్వానికి ఉన్న ప్రచార యావను ఆ శాఖలో పనిచేసే అధికారులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ముఖ్యంగా ఒక అధికారి అయితే యాడ్స్ రూపంలో అడ్డగోలుగా దోచుకున్నారు. మిస్టర్ 60% గా ముద్రపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన నేపథ్యంలో గత అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.గత భారత రాష్ట్ర సమితి పరిపాలనకు సంబంధించి నిర్వహిస్తున్న సమీక్షల్లో పలు అవకతవకలు బయటికి వస్తున్నాయి. ఇప్పటికే ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ పనితీరుపై శ్వేత పత్రాలు విడుదల చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ పనితీరుపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించింది. అయితే ఇందులో జరిగిన అవకతవకలు మైండ్ బ్లాంక్ చేస్తున్నాయి. గత ప్రభుత్వ పెద్దలు పౌర సంబంధాల శాఖలో తమకు అనుకూలమైన ఒక వ్యక్తిని కీలక పోస్టులో నియమించి అడ్డగోలుగా దోచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ శాఖ పని తీరుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే ఆరోపణలు చేస్తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి లెక్కలు తేలుస్తామని అప్పట్లోనే చెప్పింది. అయితే ఈ శాఖకు సంబంధించిన వ్యవహారాలపై నిర్వహించిన సమీక్షలో ఓ అధికారి పనితీరు వెలుగులోకి వచ్చింది. ఆయన డైరెక్టర్ గా వ్యవహరించిన సమయంలోనే కోట్లాది రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టిందని తెలుస్తోంది. రెండుసార్లు కేసీఆర్ ఆధ్వర్యంలో కొలువుదీరిన భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం భారీగా ప్రకటనలు కుమ్మరించింది. ముఖ్యంగా కేసీఆర్ జాతీయ రాజకీయాల ప్రకటన నేపథ్యంలో తెలంగాణ మోడల్ అంటూ దేశం మొత్తం ప్రకటనలు ఇచ్చింది. అయితే దీనికి పథకాలు అనే కలరింగ్ ఇచ్చింది. ఇదేమని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ఆ పథకాల మొత్తం ప్రజలకు చేరాలనే కారణం తోనే ప్రకటనలు ఇస్తున్నామని ప్రకటించింది. పాలకులకు ప్రచార యావ ఉన్న నేపథ్యంలో సమాచార పౌర సంబంధాల శాఖలో పనిచేసే అధికారి దానిని తనకు అనుకూలంగా మలుచుకున్నాడు. పైగా ప్రభుత్వ పెద్దల అండదండలు పుష్కలంగా ఉండటంతో అవినీతికి శ్రీకారం చుట్టాడు.అవుట్ డోర్ మీడియాతో కలుపుకొని గడిచిన 10 సంవత్సరాలలో సుమారు 1000 కోట్ల వరకు పక్కదారి పట్టించాడనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సొమ్మును అడ్డగోలుగా ప్రచారానికి ఖర్చు చేసి దర్జాగా దోచుకున్నారని ఇందులో ఓ విశ్రాంత అధికారితో పాటు అప్పటి డైరెక్టర్ స్థానంలో ఉన్న ఓ అధికారి కీలకంగా వ్యవహరించారని ఇప్పటికీ ఆ శాఖలో గుసగుసలు వినిపిస్తున్నాయి.వాస్తవానికి ఒక ప్రకటన ఇవ్వాలి అనుకుంటే ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖకు చెబుతుంది. అక్కడ ఎం ప్యానల్ చేసుకున్న 20 ఏజెన్సీలు ఉంటాయి. కానీ అక్కడ చక్రం తిప్పింది రెండు ఏజెన్సీలు మాత్రమే. ప్రధానమైన ఐదు పత్రికలకు, న్యూస్ చానల్స్ కు ఎలాగూ రిలీజ్ ఆర్డర్ ప్రకారం ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇక మిగతా ఏజెన్సీలకు కూడా పెద్ద ఏజెన్సీల వారే మాట్లాడి ప్రకటనలు ఇచ్చేస్తూ ఉంటారు. అయితే ఇందులో ఏజెన్సీ నుంచి 15% కమిషన్ కామన్ గా ఉంటుంది. అయితే ఫుల్ జాకెట్ ప్రకటనల్లో భారీ బడ్జెట్ ఉంటే పెద్ద ఏజెన్సీలు మాయలు ప్రదర్శిస్తూ ఉంటాయి. ఇక్కడే అడ్డగోలుగా కమిషన్లు వసూలు చేస్తూ ఉంటాయి. ఇక చిన్న పత్రికలను, చిన్న చానల్స్ ను అప్పట్లో పనిచేసిన ఓ అధికారి నేరుగా తన కార్యాలయానికి పిలిపించుకునేవారు. ప్రభుత్వం యాడ్స్ ఇవ్వక పోయినప్పటికీ తాను కల్పించుకొని ఇస్తున్నానని నేను చెప్పిన రేట్ ప్రకారం అయితేనే అవి ఇస్తానని చెప్పేవాడు. అసలే చిన్నస్థాయి పత్రికలు, చానల్స్ కావడంతో ఎంతో కొంత వస్తుందని ఒప్పుకునేవారు. అయితే యాజమాన్యాలకు ఇవన్నీ తెలిసినప్పటికీ కూడా నిశ్శబ్దంగానే ఉండేవి. ఇక అధికారి ఆ శాఖలో కీలకంగా ఉన్న నేపథ్యంలో ఎవరూ పెద్దగా మాట్లాడేవారు కాదు. పైగా కేసీఆర్ ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహం ఉండడంతో ఆయన ఏకంగా 60% కమిషన్ అధికారిగా పేరుపొందారు. గడచిన పది సంవత్సరాలలో ఆ అధికారి వందల కోట్లకు పడగలెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ శాఖ పని తీరుపై సమీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆ అధికారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# తగ్గిన కరోనా కేసుల సంఖ్య



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** దేశంలో కరోనా కేసులు కాస్త తగ్గుముఖం పట్టాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక ప్రకారం గడిచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 609 కేసులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 3వేల 368 యాక్టివ్ కేసులు ఉన్నాయి. ఇక గురువారం ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. కేరళలో ఇద్దరు, కర్ణాటకలో ఒకరు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో కరోనా మరణాల సంఖ్య 5,33,412కి చేరింది. ప్రస్తుతం దేశంలో 0.01 శాతం మాత్రమే యాక్టివ్ కేసులు రికవరీ రేటు 98.81 శాతం, మరణాల రేటు 1.18 శాతంగా ఉన్నట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588